కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 16, అక్టోబర్ 2026 16 పేజీలు





చెడ్డపేరు..!

2లో

పుష్కరాల పనులలో వేగం పెంచాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: 2027లో నిర్వహించనున్న గోదావరి మహా పుష్కరాలకు సంబంధించి చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ప్రసునాంబలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, పుష్కరాల పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులను సకాలంలో ...

జాప్యం జరిగితే జిల్లాకు చెడ్డపేరు

నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

అధికారుల ప్రతిరోజు పరిశీలించాలి..

నవంబర్ 1 నుంచి మే 31 వరకు అన్ని పనులు పూర్తి చేసేలా కార్యాచరణ

ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

నెలవారీ లక్ష్యాలతో అవసరం అయితే రాత్రింబవళ్లు పనులు చేపట్టాలి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఏసీబీ వలలో చిక్కిన రెవెన్యూ చేపలు..

రూ.10 వేల లంచం డిమాండ్.. రూ.8 వేలు తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్, ఆపరేటర్!

చెక్కుపల్లి గ్రామానికి చెందిన మహిళ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన అవినీతి..

వేములవాడ రూరల్ ప్రభాత వార్త : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికా రులు మెరుపుదాడులు నిర్వహించారు. లంచం తీసుకుంటుండగా భూభా రతి కంప్యూటర్ ఆపరేటర్ అనిల్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో తహసీల్దార్ అబూబాకర్‌ను సైతం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



2లో

సింగరేణి గర్జనతో రాష్ట్ర రాజకీయాల్లో వేడి..!

2లో



సభతో కేడర్‌లో కొత్త ఉత్సాహం .. ఓట్లుగా మారితేనే అసలు సత్తా

నేతలు ముగ్గురు ..అంతర్గత విభేదాలు? .. కాంగ్రెస్, బీజేపీలకు సవాల్!

గోదావరిఖని , ప్రభాత వార్త: రామగుండంలో బీఆర్ఎస్ రాజకీయాలకు కేటీఆర్ పర్యటన కొత్త ఊపునిచ్చింది. సింగరేణి కార్మిక గర్జన సభతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తగా.. సింగరేణి కార్మికులే లక్ష్యంగా బీఆర్ఎస్ మరోసారి రాజకీయ సమరానికి తెరలేపింది. గత ఎన్నికల పరాజయంతో డీలా పడిన కేడర్‌లో కదలిక తీసుకు రావడం, కార్మిక వర్గాల్లో పార్టీ పట్టును నిలబెట్టుకోవడం లక్ష్యంగా సాగిన ఈ పర్యటన స్థానిక రాజకీయాల్లో చర్చనీ యాం శంగా మారింది. అయితే సభకు తరలివచ్చిన జనసం దోహం, ర్యాలీ హడావుడి ఎంతవరకు ఓట్లుగా మారతా యన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న..!



2లో

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

సిబ్బంది కోసం ఘనంగా ఏర్పాట్లు చేసిన సీపీ గౌష్ ఆలం

ముఖ్య అతిథులుగా హాజరైన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శివకుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఎఫ్ఓ సత్యనారాయణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేక చొరవతో పరేడ్ గ్రౌండ్‌లో ఈ సంబరాలకు ఘనమైన ఏర్పాట్లు చేశారు.



సింగరేణి గర్జనతో రాష్ట్ర రాజకీయాల్లో వేడి!

సభతో కేడర్‌లో కొత్త ఉత్సాహం .. ఓట్లుగా మారితేనే అసలు సత్తా

నేతలు ముగ్గురు ..అంతర్గత విభేదాలు? .. కాంగ్రెస్, బీజేపీలకు సవాల్!

గోదావరిఖని , ప్రభాత వార్త: రామగుండంలో బీఆర్ఎస్ రాజకీయాలకు కేటీఆర్ పర్యటన కొత్త ఊపునిచ్చింది. ‘సింగరేణి కార్మిక గర్జన’ సభతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తగా.. సింగరేణి కార్మికులే లక్ష్యంగా బీఆర్ఎస్ మరోసారి రాజకీయ సమరానికి తెరలేపింది. గత ఎన్నికల పరాజయంతో డీలా పడిన కేడర్‌లో కదలిక తీసుకురావడం, కార్మిక వర్గాల్లో పార్టీ పట్టును నిలబెట్టుకోవడం లక్ష్యంగా సాగిన ఈ పర్యటన స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే సభకు తరలివచ్చిన జనసందోహం, ర్యాలీ హడావుడి ఎంతవరకు ఓట్లుగా మారతాయన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న..!

కార్మికులే టార్గెట్!

రామగుండం రాజకీయాల్లో సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల ఓట్లు కీలక ప్రభావం చూపగలవు. ఈ నేపథ్యంలో సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం, కార్మికుల హక్కుల పరిరక్షణ అంశాలను కేటీఆర్ ప్రధానంగా ప్రస్తావించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. సింగరేణి అస్తిత్వానికి ముప్పు వాటిల్లితే సహించేది లేదన్న సంకేతాలతో కార్మిక వర్గాలకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఈ అంశాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లగలిగితే బీఆర్ఎస్‌కు కొంతమేర రాజకీయ ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. అయితే కార్మికుల సమస్యలపై మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణలోనూ చొరవ చూపాల్సి ఉంటుంది.

కేడర్‌లో కదలిక.. నిలకడ ఎన్ని రోజులు ?

కేటీఆర్ పర్యటనతో స్థానిక బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. భారీ ర్యాలీ, సభకు కార్యకర్తల తరలింపు పార్టీ బలప్రదర్శనకు వేదికగా నిలిచాయి. ఎన్నికల ఓటమి తర్వాత నిస్తేజంగా ఉన్న నాయకులు, కార్యకర్తలకు అధిష్ఠానం అండగా ఉందన్న భరోసా కలిగించే ప్రయత్నం జరిగింది. అయితే సభ రోజు కనిపించిన హడావుడి ఎన్నికల వరకు కొనసాగుతుందా? స్థానిక నాయకత్వం అదే సమన్వయంతో పనిచేస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే.

కాంగ్రెస్‌పై గురి.. బీజేపీతో పోటీ!

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సింగరేణికి సంబంధించిన అంశాలపై కేటీఆర్ చేసిన విమర్శలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులకు ఈ సభ ఒక రాజకీయ వేదికగా మారింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు కార్మిక సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేస్తే అధికార పార్టీని ఇరకాటంలో పెట్టవచ్చన్నది బీఆర్ఎస్ వ్యూహంగా కనిపిస్తోంది. మరోవైపు సింగరేణి ప్రాంతంలో పట్టు పెంచుకునేందుకు బీజేపీ కూడా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో పోటీ మరింత ఆసక్తికరంగా మారే అవకాశముంది.

ముగ్గురు నేతలు.. అంతర్గత విభేదాలే అసలు అడ్డంకి!

బహిరంగ సభలతో కేడర్‌లో జోష్ నింపడం ఒక ఎత్తయితే.. స్థానికంగా నాయకుల మధ్య విభేదాలను చక్కదిద్దడం మరో ఎత్తు. రామగుండంలో బీఆర్ఎస్ తన బలాన్ని పెంచుకోవాలంటే నాయకుల మధ్య సమన్వయం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం తప్పనిసరి. అంతర్గత రాజకీయాలను పక్కనపెట్టి అందరినీ కలుపుకొని ముందుకు సాగితేనే సభ ద్వారా వచ్చిన ఊపు నిలబడుతుంది. లేకుంటే సభ సందడి కొద్దిరోజులకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది.

ఊపు వచ్చింది.. గెలుపు డౌట్?

కేటీఆర్ పర్యటన బీఆర్ఎస్ శ్రేణుల్లో కదలిక తీసుకొచ్చిందనడంలో సందేహం లేదు. సింగరేణి కార్మికుల సమస్యలను రాజకీయ అజెండాలోకి తీసుకురావడంతోపాటు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసే ప్రయత్నం జరిగింది. కానీ ఎన్నికల విజయం సాధించాలంటే సభల సందడి సరిపోదు. కార్మికుల విశ్వాసాన్ని చూరగొనడం, స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడటం, ప్రత్యర్థుల వ్యూహాలను తిప్పికొట్టడం కీలకం.



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

సిబ్బంది కోసం ఘనంగా ఏర్పాట్లు చేసిన సీపీ గౌష్ ఆలం

ముఖ్య అతిథులుగా హాజరైన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శివకుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఎఫ్ఓ సత్యనారాయ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేక చొరవతో పరేడ్ గ్రౌండ్‌లో ఈ సంబరాలకు ఘనమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో, నృత్యాలతో పరేడ్ గ్రౌండ్‌లో సందడి చేశారు.ఈ వేడుకలకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శివకుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కుటుంబ సమేతంగా హాజరుకాగా, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ సత్యనారాయణ కూడా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ... పండుగల వేళల్లో సాధారణ ప్రజల భద్రత కోసం పోలీసులు రేయింబవళ్లు యూనిఫాంలో బందోబస్తు విధుల్లో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా సద్దుల బతుకమ్మ రోజున సిబ్బంది విధుల్లో బిజీగా ఉంటారని, అందువల్ల మహిళా ఉద్యోగులు, సిబ్బంది కుటుంబాలు కూడా పండుగ ఆనందాన్ని ఆస్వాదించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను ముందుగానే ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శివకుమార్ మాట్లాడుతూ... ప్రజలంతా ఇళ్లలో సురక్షితంగా, ప్రశాంతంగా పండుగలు జరుపుకుంటున్నారంటే దానికి కారణం పోలీస్ శాఖ నిరంతరం నిర్వహించే బందోబస్తు విధులేనని కొనియాడారు. పోలీసు సిబ్బంది సేవలను అభినందిస్తూ, అందరికీ బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఎఫ్ఓ సత్యనారాయణలు మాట్లాడుతూ... కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ యంత్రాంగం, మహిళా సిబ్బంది కోసం సీపీ ఆధ్వర్యంలో ఇంతటి చక్కటి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సిబ్బంది అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు అందజేశారు.ఈ వేడుకల్లో పలువురు పోలీసు ఉన్నతాధికారులు, మహిళా అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





గంజాయి సేవిస్తూ ఇద్దరు యువకులు పట్టివేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త మండలంలోని వెంకట్రావుపల్లె సమీపంలో ఉన్న అనంతగిరి ప్రాజెక్టు వద్ద గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు గురువారం పట్టుకున్నారు.రోజువారీ పెట్రోలింగ్‌లో భాగంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు రోడ్డువక్కన ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు.గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిపై కేసు నమోదు చేశారు.పట్టుబడిన యువకులు చిన్నకోడూరు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన పిండి అనిల్ (25),బండి పెళ్లి సాయి కిరణ్ (29)గా పోలీసులు గుర్తించారు.వారికి నిర్వహించిన గంజాయి పరీక్షల్లో పాజిటివ్ రావడంతో సిరిసిల్లలోని రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించినట్లు ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు రెండో ఎస్సై లక్ష్మతి వెల్లడించారు.పెట్రోలింగ్ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి యువకులను పట్టుకున్న హెడ్ కానిస్టేబుళ్లు కొమురయ్య, రమణారెడ్డి, కానిస్టేబుల్ వెల్మ శ్రీకాంత్‌రెడ్డిని ఎస్సై అభినందించారు.

జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపికైన గూడెపు వంశి

ముస్తాబాద్ ప్రభాత వార్త: నామాపురు జడ్పీహెచ్ ఎస్ పాఠశాల నుండి జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపిక అయిన గుడెపు వంశిక ను నమాపూర్ సర్పంచ్ మాదాస్ అనిల్ ఆధ్వర్యములో గ్రామ పంచాయతీ ఆధ్వర్యములో గురువారం సన్మానించారు.ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ తాడేపు కొమురయ్య,గ్రామ పాలక వర్గం,తదితరులు పాల్గొన్నారు.





ఏసీబీ వలలో చిక్కిన రెవెన్యూ చేపలు..

రూ.10 వేల లంచం డిమాండ్.. రూ.8 వేలు తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్, ఆపరేటర్!

చెక్కుపల్లి గ్రామానికి చెందిన మహిళ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన అవినీతి..

వేములవాడ రూరల్ ప్రభాత వార్త : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపుదాడులు నిర్వహించారు. లంచం తీసుకుంటుండగా భూభారతి కంప్యూటర్ ఆపరేటర్ అనిల్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో తహసీల్దార్ అబూబాకర్‌ను సైతం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

చెక్కుపల్లి మహిళ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన అవినీతి

వేములవాడ రూరల్ మండలంలోని చెక్కుపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ తన భూమికి సంబంధించిన పనుల కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించింది. ఈ క్రమంలో భూమికి సంబంధించిన పని పూర్తి చేయాలంటే రూ.10,000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. చివరకు రూ.8,000 ఇచ్చేందుకు ఒప్పందం కుదరడంతో బాధితురాలు ఏసీబీ అధికారులను ఆశ్రయించింది.

ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ

బాధితురాలి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో తహసీల్దార్ కార్యాలయంలో దాడులు నిర్వహించారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు భూభారతి కంప్యూటర్ ఆపరేటర్ అనిల్ బాధితురాలి నుంచి రూ.8,000 లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. ఈ కేసులో తహసీల్దార్ అబూబాకర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

రూ.8 వేల లంచం..

ఎనిమిదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం! లంచం తీసుకున్న కేసులో నేరం నిరూపితమైతే అవినీతి నిరోధక చట్టం ప్రకారం జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది. ఈ కేసులో తదుపరి విచారణ, చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి. ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరు ఈ కేసుకు సంబంధించి తహసీల్దార్ అబూబాకర్, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్‌ను ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు సమాచారం. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

తక్కువ నీటితో పండే పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: యాసంగి సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నీటి లభ్యతను బట్టి సాగు నిర్ణయాలు తీసుకోవాలని, అవసరమైతే పొలాలను బీడుగా ఉంచుకోవాలని సూచించారు. మొక్కజొన్న, పప్పుధాన్యాలు, కూరగాయలు వంటి తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలతో పాటు తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టాలను నివారించడంతో పాటు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా రైతులకు సూచనలు ఇవ్వాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పంటల ఎంపికపై మార్గనిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. వానాకాలం ధాన్యం సేకరణకు ముందస్తు అంచనాలు రూపొందించాలని, జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు (పీపీసీ) ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉందో, ప్రైవేటు మార్కెట్‌కు ఎంత వెళ్లవచ్చో స్పష్టంగా అంచనా వేసి, సేకరణకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జాప్యం జరిగితే జిల్లాకు చెడ్డపేరు

గోదావరి పుష్కరాల పనులలో వేగం పెంచాలి

నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

అధికారుల ప్రతిరోజు పరిశీలించాలి..

నవంబర్ 1 నుంచి మే 31 వరకు అన్ని పనులు పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

పెండింగ్ భూసేకరణ నోటిఫికేషన్లను సోమవారం నుంచి జారీ చేయాలి.. నెలవారీ లక్ష్యాలతో అవసరం అయితే రాత్రింబవళ్లు పనులు చేపట్టాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: 2027లో నిర్వహించనున్న గోదావరి మహా పుష్కరాలకు సంబంధించి చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ప్రసూనాంబలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, పుష్కరాల పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులను సకాలంలో పూర్తి చేయకపోతే జిల్లాకు చెడ్డపేరు వస్తుందని అన్నారు. ప్రతి పనికి స్పష్టమైన షెడ్యూల్ రూపొందించుకొని, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు చేపట్టే ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ, అవసరమైన చోట జనరేటర్లు ఏర్పాటు చేసి రాత్రింబవళ్లు పనులు చేపట్టాలని సూచించారు.నవంబర్ 1వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే 30వ తేదీ వరకు అన్ని శాఖలు తమ పరిధిలోని పనులను పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి ప్రకారం పనుల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, హెడ్ ఆఫీస్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అంశాలను ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత పుష్కర స్నానాల సమయంలో మురికి నీరు, కొంత గోదావరి నదిలో కలవడం వల్ల వివాదం అయిందని ఆ పరిస్థితి రాబోయే పుష్కరాల సమయంలో ఎట్టి పరిస్థితుల్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ధర్మపురిలో ప్రస్తుతం ఉన్న ఘాట్‌ను 270 మీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.22.16 కోట్లతో పనులు చేపట్టగా, టెండర్లు ఖరారై పనులు ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు. ధర్మపురిలో కొత్తగా 30 మీటర్ల ఘాట్ నిర్మాణానికి రూ.6 కోట్లు, కోటిలింగాలలో 210 మీటర్ల ఘాట్ అభివృద్ధికి రూ.16.13 కోట్లు కేటాయించినట్లు వివరించారు. రాయపట్నం, తిమ్మాపూర్, రాజారం, ఎర్దండి, కొమటి కొండాపూర్, బర్తిపూర్, వేములకూర్తి, రత్నలమడుగు, ఫకీర్ కొండాపూర్, వల్గొండ తదితర ప్రాంతాల్లో కొత్త ఘాట్ల నిర్మాణం, నిర్వహణ పనులకు రూ.11.99 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ధర్మపురి వీఐపీ ఘాట్ రహదారి నిర్మాణం, రెండు వంతెనలు, హెలిపాడ్ ఏర్పాటుకు సంబంధించిన పనులు, నంది విగ్రహం నుంచి ధర్మపురి ఆలయం వరకు సీసీ రోడ్డు విస్తరణ, కోటిలింగాల ఆలయానికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తదితర పనుల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. కమలాపూర్, తిమ్మాపూర్, అక్షయపల్లి రహదారులు, వివిధ బైపాస్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు కూడా చేపడుతున్నట్లు తెలిపారు.ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో రూ.15 కోట్లతో 46 అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరయ్యాయని, వీటిలో 33 పనులకు ఎల్ఓఏ జారీ చేసినట్లు కలెక్టర్ వివరించారు. మిగిలిన పనులకు టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి, వెల్గటూర్ ప్రాంతాల్లోని ఘాట్లు, పార్కింగ్ స్థలాలు, రహదారుల వద్ద లైటింగ్ ఏర్పాట్లకు రూ.6 కోట్లు కేటాయించగా, రూ.5.46 కోట్లకు పైగా అంచనాలతో పనులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. వీఐపీ రోడ్డు, ధర్మపురి ఆలయ మాడవీధుల అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ చేసేందుకు అట్టనే మినహాయింపు కోసం ప్రతిపాదనలు సమర్పించామని ఇవి తొందరగా వస్తే పనులు వేగవంతంగా ప్రారంభమయ్యే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు...ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, పుష్కరాల భద్రత కోసం మొత్తం 9,978 మంది పోలీసు సిబ్బందితో పాటు 22 అదనపు బలగాల యూనిట్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. ధర్మపురిలో 4,010 మంది సిబ్బంది, 12 యూనిట్లు, బీర్పూర్‌లో 1,990 మంది సిబ్బంది, 10 యూనిట్లు, వెల్గటూర్‌లో 1,861 మంది, మల్లాపూర్‌లో 1,051 మంది, రాయికల్‌లో 626 మంది, ఇబ్రహీంపట్నంలో 440 మంది సిబ్బందిని కేటాయించేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. భారీ సంఖ్యలో వచ్చే భక్తులను ఉద్దేశించి ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అవసరమైన మేర రోడ్డు డైవర్షన్స్ చేపడతామని రోడ్లలో ఎక్కడ కూడా ఎటువంటి సమస్య రాకుండా ముందస్తుగానే పరిశీలిస్తామని ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా ఎక్కడికక్కడ సిబ్బందిని ఏర్పాటు చేస్తూ సజావుగా పుష్కరాలను నిర్వహించేందుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారువివిధ జిల్లాలో మార్గాల నుంచి పుష్కరాలకు వచ్చే భక్తులకు సరైన పార్కింగ్ సౌకర్యం ఉండే విధంగా ప్రణాళికల సిద్ధం చేస్తున్నామని ప్రతి రూటుకు సెపరేట్ పార్కింగ్ ఏరియాలో ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్. దినేష్, ఆర్.డి.ఓ. లు, పి.ఆర్, ఆర్ బి, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ , దేవాదాయ, మున్సిపల్, రెవెన్యూ , పోలీస్ శాఖల అధికారులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





శాలపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం...

కారు బోల్తాపడి ఒకరి దుర్మరణం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: హుజూరాబాద్ మండలం శాలపల్లి గ్రామంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నలుగురు వ్యక్తులతో వెళ్తున్న ఓ కారు ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను బయటకు తీసి, మెరుగైన చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదానికి గల పూర్తి కారణాలు, మృతుడికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

వ్యవసాయ బావిలో శవమై తేలిన వ్యక్తి....

రాజపల్లిలో విషాదం



జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: హుజూరాబాద్ మండలం రాజపల్లి గ్రామ శివారులో ఓ వ్యక్తి వ్యవసాయ బావిలో శవమై తేలిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం... శంకరపట్నం మండలం కేశవపట్నంకు చెందిన నెల్లి తిరుపతి (43) భార్యకు దూరంగా ఉంటూ, రెండేళ్లుగా రాజపల్లిలోని తన అమ్మమ్మ గారింటి వద్ద ఉంటున్నాడు. గురువారం ఉదయం అతను ఇంట్లో కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించగా.. సమీపంలోని వ్యవసాయ బావిలో విగతజీవుడిగా కనిపించాడు. బావిలో నీరు ఎక్కువగా ఉండటంతో, సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకుని శ్రమించి మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, తిరుపతి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

నేరాలు-దారుణాలు

ప్రధాన రోడ్లపై పట్టింపేది..?

ముందే ప్రమాదకర మలుపులు... ఆపై దట్టంగా పిచ్చి మొక్కలు

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల క్రాస్ రోడ్డు నుండి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు ఇరువైపు పిచ్చి మొక్కలు విస్తరించాయి, సుమారు 5 ఫీట్ల ఎత్తు పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డును కమ్ముతున్నాయి, ప్రతిరోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగే ఈ రోడ్డు ముందే పలుచోట్ల ప్రమాదకర మలుపులు ఉండ గా, వర్షాకాలంలో రోడ్డు ఇరువైపులా పిచ్చి గడ్డి మొక్కలు పెరిగి మూల మలుపులు వద్ద ప్రమాదకరంగా నెలకొన్నాయి, ఎదురుగా ఏ వాహనం వచ్చేది కూడా కనిపించకపోవడం , రోడ్డు పక్కన బాటసారిలకు సైతం ఈ రోడ్డు పై వెళ్లడం ప్రమాదకరంగా మారింది, ఇక పోతే, వరద కాలువ వద్ద, జూనియర్ కళాశాల నుండి బ్లాక్ చౌరస్తా వరకు అనేకచోట్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలు ఏర్పడడంతో వాహనదారులు అనేక అవస్థలు పడుతు న్నారు, ఆర్ అండ్ బి అధికారులు రోడ్డును మరమ్మతు చేసి, పిచ్చి మొక్క లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు,

మడక శివారులో ఘోర రోడ్డు ప్రమాదం,

రెండు లారీలు ఢీ! డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్న లారీలు..

ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండలం మడక గ్రామ శివారులో గురువారం రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పొత్కపల్లి గోదాము నుంచి మొక్కజొన్నలను సుల్తానాబాద్‌కు తరలిస్తున్న లారీని,



మడక గ్రామ శివారులోని ఓ మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న మరో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదుపుతప్పిన రెండు లారీలు రహదారి పక్కనే ఉన్న వరి పొలాల్లోకి దూసుకెళ్లి పడిపోయాయి. దీంతో ఓ లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ఈ ప్రమాదం జరగడంతో స్థానికులు, వాహనదారులు ఆందోళనకు గురయ్యారు. రహదారిపై మూలమలుపుల వద్ద వాహనదారులు వేగాన్ని నియంత్రించి, అప్రమత్తంగా ప్రయాణించాలని స్థానికులు సూచిస్తున్నారు.

పోలీస్ అరాచకాలకు చరమగీతం పాడతాం

జర్నలిస్టులను అణచివేస్తే రణరంగమే

న్యాయం కోసం గుజ్జర్ల తరహా పోరాటం

ఆసుపత్రిలో బాధిత జర్నలిస్టులకు పరామర్శ



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : జర్నలిస్టులపై జరుగుతున్న పోలీసు అరాచకాలను ఏ మాత్రం ఉపేక్షించ కుండా చరమగీతం పాడుతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, ఇండిపెండెంట్ మీడియా సంస్థల న్యాయ సలహాదారు జక్కనపల్లి గణేష్ లు హెచ్చరించారు. ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పోలీసుల చేతిలో థర్డ్ డిగ్రీకి గురై పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ లు పొత్తూరి శేఖర్, రాతిపల్లి సంపత్‌లను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులను అణిచివేస్తే రణ రంగానికైన సిద్ధమేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను భయపెట్టడం, బెదిరించడం, దాడులకు పాల్పడడం సరికాదన్నారు. బాధితుల న్యాయం కోసం గుజ్జర్ల తరహా పోరాటానికి సిద్ధమవుతామన్నారు. పరామర్శించిన వారిలో జర్నలిస్ట్ లు మొగిలి సతీష్, అనిల్ తదితరులు ఉన్నారు.

హంస, శేష వాహనాలపై శ్రీవారు

కోరుట్ల, ప్రభాతవార్త :



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర, అష్టలక్ష్మి ఆలయాల్లో స్వామి వారు హంస, శేష వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. స్వామివారి శోభాయాత్రకు మహిళలు మంగళహారతులో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ ఈవో విక్రం గౌడ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆలయ చైర్మన్ యతి రాజం నరసయ్య, బురుగు రామస్వామి, పలు ఆలయాల నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మన్నెగూడెంలో భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో శ్రీమాత సేవ సమితి, శ్రీ చైతన్య గణేష్ దుర్గా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాలతో గ్రామంలో పండుగ శోభ సంతరించుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

కొండాపూర్‌లో వైభవంగా అమ్మవారి బోనాల ఉత్సవం

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కొండాపూర్ గ్రామంలో కొలువైన అమ్మవారికి గురువారం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు భక్తితో కొలుస్తూ బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో కళకళలాడాలని భక్తులు ప్రార్థించారు. బోనాల సమర్పణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. గ్రామీణ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తులు భక్తిప్రపత్తులతో నిర్వహించడం విశేషం. గ్రామంలో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తితో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించడం ద్వారా గ్రామ ప్రజలు తమ ఆధ్యాత్మిక విశ్వాసాన్ని చాటుకున్నారు.



బ్యాంకుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

సైబర్ మోసాల నివారణకు ఖాతాదారులకు అవగాహన కల్పించాలి



మేడిపల్లిభీమారం, ప్రభాతవార్త: బ్యాంకుల భద్రతను పటిష్టం చేయడంతో పాటు సైబర్ నేరాల నివారణకు బ్యాంకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొమ్ము తిరుపతి సూచించారు. గురువారం ఉమ్మడి మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన బ్యాంక్ మేనేజర్లతో ఆయన సమావేశం నిర్వహించి భద్రతా చర్యలు, సైబర్ మోసాల నియంత్రణపై పలు సూచనలు చేశారు.బ్యాంకుల్లో సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు నిరంతరం పనిచేసేలా చూడాలని, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.. ఖాతాదారులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలని కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమైన సీఐ కొమ్ము తిరుపతి, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, తమ ఆరోగ్యం, వ్యక్తిగత భద్రతపైనా శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజల భద్రత, బ్యాంకుల రక్షణ, సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి నిధుల మంజూరు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ గారి కృషితో సంగెం గ్రామానికి రూ.3.65 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. సంగెం గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి కల్వర్టు నిర్మాణం కోసం కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల ఇటీవల జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కలిసి సంగెం గ్రామానికి కల్వర్టు నిర్మించాలని ఎమ్మెల్యే కోరారు. స్పందించిన ఆయన అధికారులు ప్రతిపాదనలను పరిశీలించి రూ.3.65 లక్షల నిధులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు.

బిజెపి కార్మిక సెల్ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ కట్ట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ సామాజిక భద్రత కార్యక్రమం కింద వికలాంగుల సంక్షేమం కోసం పలు నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాసిల్ చౌరస్తా వద్ద మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్మిక విభాగం కన్వీనర్ కట్ట విజయ్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులుగా గుర్తించేందుకు గతంలో 80 ఉన్న వైకల్యాన్ని 40 శాతం వరకు తగ్గించి వారికి జాతీయ భద్రతా కార్యక్రమం కింద ఆర్థిక సాయం అందజేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. కుల,మత, ప్రాంత, పేద ధనిక అనే తేడా లేకుండా పుట్టినప్పటి నుండి ప్రతి వికలాంగులకి ఈ పథకాన్ని వర్తింప చేయడాన్ని ఆయన స్వాగతించారు. 2030 31 వరకు ఐదేళ్లపాటు వికలాంగుల సంక్షేమ పథకాల అమలు కోసం రూ.53,428 కోట్ల బడ్జెట్ను కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వాలలో సంక్షేమ పథకాలు కేవలం కాకితాల వరకే పరిమితం అయ్యాయని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అట్టడుగు వ్యక్తి వరకు అందే విధంగా వాటిని చిత్త శుద్ధితో అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్మిక విభాగం నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ గురువారం పంపిణీ చేశారు. కోరుట్ల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.72 లక్షల 8వేల 3వందల విలువగల 72 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో సరైన బుద్ధి చెబుతారని హితవు పలికారు ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన



సీఐ తిరుపతి, ఎస్ఐ శ్యామ్ రాజ్

కోరుట్ల, ప్రభాతవార్త: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిమజ్జన ప్రాంతంలో చేపట్టిన ఏర్పాట్లను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరువతి, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్యామ్ రాజ్ లు మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన భద్రతా చేశామని సూచించారు. బతుకమ్మ నిమజ్జనకు వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ అరుణ్, కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం....

పూసాల మార్కండేయ దేవాలయంలో ఐదో రోజు ప్రత్యేక పూజలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్‌లోని పూసాల భక్త మార్కండేయ దేవాలయంలో ఐదో రోజు అమ్మవారిని లలితా త్రిపుర సుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి నిత్య అభిషేకం నిర్వహించడంతోపాటు నవగ్రహాలకు, బ్రహ్మకలశానికి, నవదుర్గా కలశాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వలస భాస్కర్, నల్ల శంకరయ్య, పేగడ కిషన్, ఎగడ ఆంజనేయులు, అడిగొప్పుల లింగమూర్తి, శ్రీరాముల శంకర్, కండక్టర్ శంకరయ్య, వోడ్నాల రమేష్, మద్ది సదయ్య తదితరులు పాల్గొన్నారు. పూసాల గ్రామ ప్రజలతోపాటు సుల్తానాబాద్ పట్టణానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అమ్మవారి కృపాకటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.



భూముల రీసర్వేలో తప్పులకు తావివ్వొద్దు

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

రీసర్వే అధికారులకు శిక్షణ.. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో భూముల రీసర్వేను కచ్చితమైన వివరాలతో, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రీసర్వే అమలుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో సర్వే పనులు సమర్థవంతంగా జరిగేలా చూడాలన్నారు. ప్రతి బృందంలో ఇన్‌చార్జి అధికారి, గ్రామ పరిపాలన అధికారి, సర్వేయర్, లైసెన్స్‌డ్ సర్వేయర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్దేశిత విధానాన్ని పాటించాలని ఆదేశించారు. సర్వేకు ముందే సంబంధిత భూముల షెడ్యూల్ వివరాలను రైతులకు తెలియజేయాలని, సర్వే తేదీ, సమయాన్ని ముందస్తుగా సమాచారం ఇచ్చి వారి సమక్షంలోనే ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ విస్తీర్ణం, సరిహద్దులు, హద్దులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కచ్చితంగా గుర్తించి నమోదు చేయాలన్నారు. సర్వేలో సేకరించిన వివరాలను నిబంధనల ప్రకారం రికార్డుల్లో నమోదు చేస్తూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూములకు సంబంధించిన రికార్డులను జాగ్రత్తగా పరిశీలించి, హద్దుల విషయంలో తేడాలు లేదా సందేహాలు తలెత్తితే నిబంధనల ప్రకారం వాటిని పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. రైతులకు సర్వే ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా పనులు నిర్వహించాలని, నిర్ణీత కార్యాచరణ ప్రకారం రీసర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే పూర్తయిన తర్వాత భూములకు స్పష్టమైన హద్దులతో కూడిన ఆధార్ తరహా ప్రత్యేక భూధారణ సంఖ్యను కేటాయించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. భూముల వివరాల్లో కచ్చితత్వం, పారదర్శకత పెరిగేలా అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే డి. సోమేశ్వర్, రీసర్వేకు సంబంధించిన నాయిబ్ తహసీల్దార్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి జిల్లా పద్మశాలి సంఘం కృతజ్ఞతలు

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి నియోజకవర్గంలో పద్మశాలి కులస్తులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి జిల్లా పద్మశాలి సంఘం కృతజ్ఞతలు తెలిపింది. చొప్పదండి మండల పరిధిలో ని అత్యధిక జనాభా కలిగిన పద్మశాలి వర్గానికి తగిన ప్రాధాన్యత ఇచ్చినం దుకు, మండలం లో ఒక సింగిల్ విండో చైర్మన్ పదవి ఇచ్చినందుకు, చొప్పదండి మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యులుగా మహేశని సంధ్య, దూస అనసూర్యలకు అవకాశం కల్పించడం పట్ల జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి హర్షం వ్యక్తం చేశారు.పద్మశాలీలకు తగిన గుర్తింపు ఇస్తున్న ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని, రాబోయే రోజుల్లో మరిన్ని పదవుల్లో పద్మశాలీలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహే శని, పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అనుమాండ్ల సత్యం చేనేత సహకారం సంఘం అధ్యక్షులు బూర్ల రాజేశం మాజీ అధ్యక్షుడు దండే రాజయ్య మాజీ ఎంపీటీసీ గ్యాజంగి రాములు, దూస కైలాసపతి, కళ్యాణం శ్రీనివాస్, అనుబంధ సంఘాల నాయకులు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.





వరి, పసుపు రైతులు తెగుళ్లపై జాగ్రత్తలు తీసుకోవాలి

మల్యాల, ప్రభాతవార్త; మల్యాల మండలం, తాటిపల్లి లో గురువారం వ్యవసాయ అధికారులు వరి ,పసుపు పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు, ఈ సందర్భంగా , వరి పంటలో ముఖ్యంగా కంకి నల్ల ఆశించడం జరిగిందని, ఈ కంకి నల్లి నివారణకు స్పైరోమెఫిసిన్ లేదా ప్రాపర్ గెయిట్ లేదా అబమెక్టన్ పిచికారి చేయాలని రైతులకు సూచించారు, ఇట్టి మందులతో ప్రాపికోనజోల్ 200 ఏం ఎల్ ఎకరానికి కలిపి పిచికారి చేయాలని, సుడిదోమ సోకే అవకాశం ఉన్నందున వరి పొలాలకు నీటిని తడి పొడి పద్ధతిలో అనుసరించాలన్నారు,సుడిదోమ సోకినట్లయితే వెంట నే నీటిని ఆపి వరి మొదళ్ళు తడిచే విధంగా డైనోటిఫ్యూరన్ , పైమెట్రోజైన్ లేదా ట్రైఫ్లుమేజోపైరిమ్ ద్రావకాన్ని పిచికారి జరపాల న్నారు, అదేవిధంగా పసుపు పంటలో మరిఆకు తెగులు, దుంప కుళ్ళు తెగులు గుర్తించడం జరిగిందనీ, దీని నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా,,, లీటర్ నీటికి కలిపి వేర్లు తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ తిరుపతి, గ్రామ విస్తరణ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు,

కాయకల్ప అవార్డుల్లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రెండు విభాగాల్లో గుర్తింపు



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత, పారిశుద్ధం, రోగుల భద్రత, నిర్వహణ ప్రమాణాల మెరుగుదలకు చేపట్టిన కాయకల్ప కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి 2 విభాగాల్లో అవార్డులు లభించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించిన అవా ర్డుల జాబితాలో ఆసుపత్రి 90 స్కోరుతో బెస్ట్ షేరింగ్ విభాగంలో, 91 స్కోరుతో ఎకో ఫ్రెండ్లీ విభాగంలో ఎంపికైంది. ఆసుపత్రిలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఇన్‌ఫెక్షన్ నియంత్రణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు చేపడుతున్న చర్యలకు ఈ గుర్తింపు దక్కింది. ఈ పురస్కారాలు వైద్యులు, నర్సింగ్, పారామెడికల్, పారిశుద్ధ్య సిబ్బంది, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యులు, ఇతర సిబ్బందిని అభినందించారు.

వైభవంగా బహుజన బతుకమ్మ వేడుకలు

శ్రమజీవుల సంస్కృతికి ప్రతీక బహుజన బతుకమ్మోద్యమ నాయకురాలు విమలక్క

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గురువారం తెలంగాణ బహుజన బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉద్యమ నాయకురాలు విమలక్క హాజరై ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో సాంస్కృతిక పతాకంగా ఎగిరిన బతుకమ్మను పంటల పండుగగా, లౌకికవాద విలువలతో జరుపుకుంటున్నామని, ప్రకృతితో మరియు శ్రమతో ముడిపడిన దళిత, బహుజన సమాజాన్ని అంటరానిదిగా చూసే భూస్వామ్య సంస్కృతిని ప్రతిఘటిస్తూ బహుజన బతుకమ్మ ప్రజాస్వామిక రూపం తీసుకుందని పేర్కొన్నారు. 16వ ఏట అడుగుపెట్టిన బహుజన బతుకమ్మ ఈ ఏడాది అంతరిస్తున్న గ్రామీణ ఉపాధి రక్షణకు, స్వయం సమృద్ధికి మరియు దేశంలో జెన్ జ్జీ విద్యార్థియువత ఆకాంక్షలను ఎలుగెత్తి చాటేందుకు ఊరూవాడలను ఏకం చేస్తోందని పిలుపునిచ్చారు. ఎల్ నినో ప్రభావం, పంటల సమస్యలు, చెరువుల విధ్వంసం వంటి పరిస్థితుల్లో నవధాన్య సంస్కృతిని పునరుద్ధరించాలని, చిన్న నీటిపారుదల వ్యవస్థలను కాపాడుకోవడానికి రైతాంగం ఉద్యమించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్, ఏజీపీ ఉప్పు రాజు, ఏఏఎఫ్టీయూ రాష్ట్ర కార్యదర్శి అంజయ్య, టీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, వెల్తురు సదానందం, ప్రజా ఫ్రంట్ నాయకులు గుమ్మడి కొమురయ్య, జి. రాముడు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



క్రీడాల్లో రాణిస్తున్న పోచంపల్లి స్కూల్ విద్యార్థులు...

అహల్య రాష్ట్రస్థాయికి, ఆదిత్య వర్మ ఉమ్మడి జిల్లాకు ఎంపిక.





మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూరు మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యా ర్థులు అహల్య (ఇంటర్మీడి యట్) రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీలకు , ఆదిత్య వర్మ (ఏడవ తరగతి, స్విమ్మింగ్) ఉమ్మడి జిల్లా క్రీడల పోటీలకు ఎంపికై నట్లు గురువారం పాఠశాల ప్రిన్సి పాల్ పద్మ శ్రీ తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ ఫుట్ బాల్ అండర్ 19 మహిళా విభాగంలో ఎం అసల్య ఫుట్ బాల్ క్రీడా పోటీలో ప్రతిభ కనబ రిచి రాష్ట్రస్థాయి క్రీడాలకు ఎంపికైంది. అలాగే ఆదిత్య వర్మ స్విమ్మిం గ్ అండర్ 14 బాలుర విభాగంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాలకు ఎంపిక య్యారు. పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు చదువుతోపాటు పలు క్రీడలలో రాణిస్తూ పాఠశాలకు మంచి పేరు ప్రాఖ్యాతను తీసుకువస్తు న్న అహల్య, ఆదిత్య వర్మను ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుమన్, ఫిజికల్ డైరెక్టర్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

తల్లిదండ్రులను కోల్పోయిన బాలుడికి అండగా ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త; మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టులో నిమ్మల ఆనందమ్మ నాలుగు రోజుల క్రితం మృతి చెందగా, చిన్ననాడే తండ్రిని కూడా కోల్పోయిన వారి కుమారుడు ప్రకాష్ దిక్కులేని అనాథలా మారిపోయాడు, నాడు తండ్రి నేడు తల్లిని కోల్పోయి దిక్కు లేని దుర్భర స్థితి లో పుట్టెడు దుఃఖంలో ఉన్న బాలుడి ప్రకాష్ దీనగాధను తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఈ మేరకు గురువారం ఇంటర్ చదువుతున్న బాలుడు ప్రకాష్ ను అక్కున చేర్చుకునీ మనోధైర్యాన్ని నింపి తాను అండగా ఉంటానని భరో సానిచ్చారు, అంతేకాకుండా 5000 రూపాయలు ఆర్థిక సహాయం కూడా అందజేశారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తోపాటు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు,



బీజేపీ మెడికల్ సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా డాక్టర్ జె. గంగాసాగర్

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తా: డాక్టర్ గంగాసాగర్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

బీజేపీ మెడికల్ సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా మెట్‌పల్లికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ జె. గంగాసాగర్ గురువారం నియమితులయ్యారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఈ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ యాచమనేని అనుప్ రావు నూతన కన్వీనర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ, మెట్‌పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యుడు డాక్టర్ గంగాసాగర్‌కు జిల్లా కన్వీనర్ బాధ్యతలు అప్పగించడం సంతోషకరమన్నారు. ఆయన నియామకంతో జిల్లాలో పేదలకు సకాలంలో వైద్య సహాయం అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనుప్ రావు మాట్లాడుతూ, ప్రజాసేవలో ముందుండే డాక్టర్ గంగాసాగర్‌కు మరింత మంది పేదలకు సేవ చేసే అవకాశం



లభించిందన్నారు. ఆయన సేవల ద్వారా నిరుపేదలకు వైద్యపరంగా ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన కన్వీనర్ డాక్టర్ జె. గంగాసాగర్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనుప్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి ద్వారా పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ధర్మపురి వేణుగోపాల్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ పై రాహుల్ ద్వంద వైఖరి ఖండిస్తున్నాం

బిజెపి మండల అధ్యక్షులు రాజుపాల్ రెడ్డి.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

ఎస్ఐఆర్ ప్రక్రియ పట్ల రాహుల్ గాంధీ అవలంబిస్తున్న ద్వంద వైఖరిని భారతీయ జనతా పార్టీ తరపున ఖండిస్తున్నామని బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో బిజెపి నాయకులతో కలిసి గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజు పాల్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రధాన ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ ఎస్ఐఆర్ పై దేశ ప్రజలను ముఖ్యంగా దేశ యువతను పక్కతోవ పట్టిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటమిని అంగీకరించకుండా వ్యవస్థలపై బురద జల్లుతున్నారని, కాంగ్రెస్ పార్టీ గెలిచిన తెలంగాణ కర్ణాటక, కేరళ రాష్ట్రాలలో ఎన్నికలు ప్రజాస్వామ్య యుతంగా జరిగినట్టు, భారతీయ జనతా పార్టీ గెలిచిన రాష్ట్రాలలో ఓటు చోరీ



జరిగిందని అనడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ భారతీయ జనతా పార్టీ కొత్తగా తీసుకువచ్చింది కాదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా నిర్వహించారని గుర్తు చేశారు. ఈసమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మేడిచెలిమెల రవి, మారు జనార్ధన్, జంగిటి శ్రీధర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రవీందర్, యువమోర్చా మండల అధ్యక్షుడు చిలువేరు మల్లేష్ యాదవ్, నాయకులు బత్తిని శంకర్ గౌడ్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను....ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

రికార్డులు, లాకప్, పరిసరాలను పరిశీలించిన సీపీ బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ కాపీలు, పెండింగ్ కేసులు, రౌడీ షీటర్ల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ, రిసెప్షన్ కౌంటర్, లాకప్ రూమ్‌లను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితుల సమస్యలను శ్రద్ధగా విని వారికి త్వరితగతిన న్యాయం చేకూర్చాలని సిబ్బందిని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో



ఎలాంటి అలసత్వం వహించరాదని, గ్రామాల్లో నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్, చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ముస్తాబవుతున్న ముత్తారం

. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 9 ప్రాంతాల్లో సంబరాలకు ఏర్పాట్లు

ముత్తారం, ప్రభాతవార్త:

సద్దుల బతుకమ్మ వేడుకలకు ముత్తారం ముస్తాబవుతుంది. సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముత్తారం గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని సర్పంచ్ సుధాటి రవీందర్ రావు తెలిపారు. గ్రామంలోని వివిధ కాలనీలు, కూడళ్లలోని 9 ప్రధాన ప్రాంతాల్లో మహిళలు, యువతులు బతుకమ్మ సంబరాలు జరుపుకోనున్నారు. ఇందుకోసం ప్రతి వాడలో పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు సాయంత్రం వేళల్లో వీధి దీపాలు, ఇతర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. మరోవైపు, బతుకమ్మ నిమజ్జనం జరిగే కాసర్లగడ్డ-గుండ్లకుంట చెరువు మైదానాన్ని మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావు స్వచ్ఛందంగా మొరం పోయించి చదును



చేయించారు. ఈ నేపథ్యంలో నిమజ్జన కేంద్రానికి వెళ్లే మార్గాన్ని గురువారం పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జేసీబీతో శుభ్రం చేసి, ముళ్లపొదలు, పిచ్చిచెట్లు, రాళ్లను తొలగించి రహదారిని వెడల్పు చేశారు. పనులను సర్పంచ్ సుధాటి రవీందర్ రావు పరిశీలించి, పండుగలోగా అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. దీంతో గ్రామంలో బతుకమ్మ పండుగ సందడి నెలకొంది.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన మాతంగి బాలయ్య, చిలువేరి రాజయ్యలు ఇటీవల మరణించారు. మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ



సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి, లక్కారం మాజీ సర్పంచ్ సతీష్, బి ఆర్ ఎస్ నాయకులు మాదాసి రమేష్ తదితరులున్నారు.

మెట్‌పల్లి వార్త





తహసీల్దార్ ని సన్మానించిన పట్టణ రేషన్ డీలర్లు

మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:

పట్టణానికి చెందిన రేషన్ డీలర్లు గురువారం పట్టణ అధ్యక్షులు బత్తుల మురళి అధ్యవర్యం లో తహసీల్ కార్యాలయం లో తహసీల్దార్ ముక్తార్ పాషా ని మర్యాదపూర్వకం గా కలిసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు రేషన్ పంపిణీని సక్రమంగా పంపిణీ చేయాలని అన్నారు, పంపిణీ లో ఎలాంటి అవకతవకలు లేకుండా పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఖాదర్, రెవెన్యూ అధికారి కాంతయ్య , అజర్ ఆ్నల ఖాన్, చెట్లపెల్లి దేవేందర్ గౌడ్, బత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత బోనాల పండుగ



మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ కమిటీ, నవదుర్గా కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుంచి ఊరిపోచమ్మ తల్లి, చావడి వద్ద ఉన్న భూమాత అమ్మవారి ఆలయాలకు చేరుకొని కొబ్బరికాయలు కొట్టి, బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ, దుర్గామాత కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రాత్రి మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి బతుకమ్మను ఊరేగింపుగా బతుకమ్మ ఘాట్ వద్దకు తీసుకువెళ్లి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి 'పోయిరావమ్మా.. మళ్లీ రావమ్మా..' అంటూ సాగనంపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, గుడికందుల అజయ్, ఖాజా అజీమ్, బొడ్ల రమేష్, అరిగేలా అనూష రాకేష్, మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సన్న బియ్యానికి రెక్కలు...సామాన్యుడికి సెగలు

!రూ.1,400 నుంచి రూ.2,200కు చేరిన 25 కిలోల బస్తాపెరిగిన ధరలతో సామాన్యుడి పరిస్థితి అగమ్యగోచరం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

సన్న బియ్యం ధరలు ఒక్కసారిగా పెరగడంతో మండలములో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నిన్న మొన్నటి వరకు 25 కిలోల బియ్యం బస్తా రూ.1,400కు లభించగా,ప్రస్తుతం ఏకంగా రూ.2,200కు చేరడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.పెరిగిన ధరలతో నెలవారీ కుటుంబ బడ్జెట్ తలకిందులవుతోందని వాపోతున్నారు...ఒక్కసారిగా రూ.800 పెరుగుదల..సన్న బియ్యం ధరలు కేవలం కొద్ది కాలంలోనే భారీగా పెరగడం ప్రజలను కలవరపెడుతోంది.25 కిలోల బస్తాపై రూ.800 వరకు అదనపు భారం పడటంతో మధ్యతరగతి,పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.రోజువారీ కూలీ పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకునే వారు పెరిగిన ధరలతో బియ్యం కొనుగోలు చేయాలంటేనే ఆలోచించాల్సి న పరిస్థితి ఏర్పడింది...కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం..నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే పెరిగిన నేపథ్యంలో బియ్యం ధరల పెరుగుదల సామాన్యులపై మరింత భారాన్ని మోపుతోంది.కూరగాయలు,పప్పులు,వంట నూనె వంటి నిత్యావసరాల ధరలతో సతమతమవుతున్న ప్రజలకు బియ్యం ధరలు కూడా పెరగడం ఆందోళన కలిగిస్తోంది.దీంతో నెలవారీ ఖర్చులను సర్దుబాటు చేసుకోవడం కష్టంగా మారుతోందని వినియోగదారులు చెబుతున్నారు.

ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియ..అర్హులైన వారు బీ ఎల్ ఓ లకు దరఖాస్తు చేసుకోవాలి

.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

.తంగళ్లపల్లి,ప్రభాతవార్త..



ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 15.10.2026 (గురువారం), 16.10.2026 (శుక్రవారం) ప్రత్యేక శిబిరాలు కొనసాగుతుండగా, తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల నంబర్ 278, 279లో ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు.ఫారం6 ద్వారా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ఆరా తీయగా, మొత్తం 12 దరఖాస్తులు వచ్చినట్లు బూత్ లెవల్ అధికారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా నూతన ఓటర్ నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16.10.2026 (శుక్రవారం) ప్రత్యేక శిబిరాలు కొనసాగుతాయని తెలిపారు. మొదటిసారి ఓటర్లుగా నమోదు చేసుకోవాలనుకునే యువత తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడానికి ఖిఫారం6ఖి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పైన పేర్కొన్న రోజుల్లో సంబంధిత బీ ఎల్ ఓ లు బీ ఎల్ ఏ లు ఆయా నిర్దేశిత కేంద్రాలలో అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి ఓటు హక్కు పునాది వంటిదన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఫారం6 ద్వారా దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో శ్రీధర్ బాబు, ఇంచార్జి తహసీల్దార్ మురళి,సర్పంచ్ చిలువేరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియలో నిరక్ష్యం వద్దు బూత్ స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దార్ రాచకట్ల సురేష్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వెల్జీపూర్ గ్రామంలో ఓటరు నమోదు ప్రక్రియపై తహసీల్దార్ రాచకట్ల సురేష్ బూత్ స్థాయి అధికారులతో గురువారం మాట్లాడారు.ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.కొత్త ఓటర్ల నమోదు,ఓటరు జాబితాలో మార్పులు,చేర్పులు,తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ప్రత్యేక శిబిరాల నిర్వహణలో నిరక్ష్యం వహించకుండా,ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని తహసీల్దార్ పేర్కొన్నారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు.



తంగళ్లపల్లిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

తంగళ్లపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి,ఇల్లంతకుంట మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 23 తేదీ శుక్రవారం రోజున విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు సి జి ఆర్ ఎఫ్॥,నిజామాబాద్ ఛైర్ పర్సన్ కె.కిషన్ తెలిపారు.మండేపల్లి రోడ్ లోని ఫ్రెండ్స్ క్లబ్ లో ఉదయం 10.30 గం. నుండి మ. 1 గం. వరకు ఈ వేదిక కొనసాగుతుందన్నారు. తంగళ్లపల్లి సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని కోరారు.

సిరిసిల్ల పద్మశాలీలకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

హైకోర్టు న్యాయవాది గుడ్ల జ్యోతి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

సిరిసిల్ల పద్మశాలీలకు రాజకీయంగా అవకాశం ఎమ్మెల్సీ గా కల్పించాలని హైకోర్టు న్యాయవాది గుడ్ల జ్యోతి తెలిపారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో గుడ్ల జ్యోతి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి స్థానిక పద్మశాలి బిడ్డగా ఎమ్మెల్సీ అవకాశాన్ని ఇవ్వాలని కోరడంతో సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబును కలిసి సిరిసిల్ల పద్మశాలీలకు న్యాయం జరిగేలా అవకాశం కల్పించాలని కోరడం జరిగిందన్నారు. రాజకీయంగా సిరిసిల్ల పద్మశాలీలకు ఆశించిన స్థాయిలో న్యాయం జరగలేదని, రాబోయే రోజుల్లో చట్టసభల్లో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలని త్వరలోనే సీఎంని కలిసి ఎమ్మెల్సీ అవకాశాన్ని కల్పించాలని కోరుతానని తెలిపారు. వృత్తిపరంగా హైకోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తూనే, సిరిసిల్ల నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. సిరిసిల్ల బిడ్డగా ప్రతి పండగలను ఇక్కడ జరుపుకుంటారని తెలిపారు. హైకోర్టుకు సిరిసిల్ల నుండి న్యాయం కోసం వచ్చిన వారికి నా తరపున న్యాయం జరిగేలా కృషి చేస్తున్నానని తెలిపారు. సర్ తో ఓట్లను తొలగించే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఓటు హక్కు లేకపోతే గుర్తింపు ఉండదని దానిపై పోరాటం జరుగుతుందన్నారు.హక్కులను కాపాడుకోవడానికి నిరంతరం పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, లక్ష్మీనారాయణ, రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఒకేషనల్ భవనాన్ని విద్యాశాఖకు అప్పగించాలి

డీఈవోకు టీపీటీఎఫ్ వినతి



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త :

సిరిసిల్ల గీతానగర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఒకేషనల్ భవనాన్ని తిరిగి విద్యాశాఖకు అప్పగించాలని టీపీటీఎఫ్ నాయకులు కోరారు. గురువారం నూతన డీఈవో విజయ్ సాగర్‌ను సంఘం జిల్లా అధ్యక్షుడు దుమాల రమానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి, వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో తరచూ సమావేశాల వల్ల బోధనకు ఆటంకం కలుగుతోందని, గతంలో పోలీసు శాఖకు ఇచ్చిన ఒకేషనల్ గదులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున వాటిని విద్యాశాఖ శిక్షణలు, పదో తరగతి మూల్యాంకన కేంద్రానికి వాడుకోవాలని కోరారు. అలాగే కేజీబీవీల్లో రాత్రి విధులు చేసిన సిబ్బందిని మరుసటి రోజు ఉదయమే రిలీవ్ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, ఉపేందర్ పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



దుర్గామాత ఉత్సవాలకు రూ.10,016 విరాళం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్‌లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పీఏసీఎస్ డైరెక్టర్ కేతిరెడ్డి నవీన్ రెడ్డిగురువారం రూ.10 వేల పదహారు విరాళం అందజేశారు.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులకు ఈ మొత్తాన్ని అందించారు.నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ఐకమత్యంతో విజయవంతంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయంలో మహిళల కుంకుమ పూజలు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దుర్గామాత మండపములో గురువారం మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని,ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ..దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

నడిగూడెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

మండలం లోని వల్లాపురం గ్రామంలో గురువారం డి ఎం ఎఫ్ టి నిధులతో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ,పశు ఆరోగ్య ఫలదీకరణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేశగాని సరిత లక్ష్మణ్ పాల్గొని పశువైద్య శిబిరాలను అందరు వినియోగించు కోవాలి అని కోరారు. ఈ శిబిరంలో ఎదకు రాని , చూలి కట్టని పశువులకు చికిత్స చేశారు. దూడలకు నట్టలమందు కాల్షియం టానిక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి యం. రవి కుమార్ ఎల్ నీనో ప్రభావం వలన పశువులకు జరిగే హాని దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. పశు గ్రాసాల కొరత వస్తే ఎండు వరి గడ్డి, వ్యవసాయ వ్యర్థాలు, మాగుడు గడ్డి వేసి పశువులను కాపాడు కోవాలని, నీటి తోట్టెలలో నీటిని నింపి పశువులు త్రాగే విధంగా చూడాలి అని సలహా



సౌదీ అరేబియాలో జగిత్యాల జిల్లా యువకుడు మృతి

మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి పంపించేందుకు సాటా రియాద్ కృషి..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రియాద్, సౌదీ అరేబియా: సౌదీ అరేబియాలోని జిజాన్ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఘోర ప్రమాదం లో తెలంగాణ రాష్ట్రం, జగిత్యాల జిల్లాకు చెందిన యువకుడు కాశిరెడ్డి రాకేష్ మృతి చెందారు. ఆయన జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, యాకీనిపూర్ గ్రామానికి చెందినవారు. రాకేష్ సౌదీ అరేబియాలో రిగ్గర్‌గా, అంటే భారీ పరికరాలు మరియు యంత్రాల సహాయంతో బరువైన వస్తువులను ఎత్తడం, తరలించడం వంటి పనులు చేసే కార్మికుడిగా పనిచేస్తున్నారు. విధుల్లో భాగంగా జీఆర్‌పీ పైపుల మార్గం వద్ద పనిచేస్తున్న సమయంలో క్రేన్‌కు సంబంధించిన ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పైపు ఆయనపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కుటుంబానికి అండగా సాటా రియాద్ఈ విషాద ఘటనకు సంబంధించిన సమాచారాన్ని అదే ప్రాంతంలో నివసిస్తున్న, రాయికల్‌కు చెందిన శ్రీ దాసరి శ్రీనివాస్, శ్రీని హ్యూమానిటీ సర్వీస్ వాట్సాప్ సమూహ సభ్యుడు, సౌదీ అరేబియా తెలుగు సంఘం రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ కి తెలియజేశారు. సమాచారం అందుకున్న వెంటనే శ్రీనివాస్ మచ్చ స్పందించి, భారతదేశంలో ఉన్న మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో సౌదీ అరేబియా తెలుగు సంఘం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని





భరోసా ఇచ్చారు. అదేవిధంగా, తెలంగాణ ప్రవాస భారతీయుల సలహా మండలి ఉపాధ్యక్షులు మందా భీమారెడ్డి తో కూడా మాట్లాడి, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించే అంశంపై సమన్వయం చేస్తున్నారు. మృతదేహాన్ని స్వదేశానికి పంపించేందుకు చర్యలుమృతుడు రాకేష్ భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా స్వ గ్రామానికి తరలించేందుకు భారత రాయబార కార్యా లయం, రియాద్ మరియు భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం, జెద్దాతో సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు చేపట్టేందుకు శ్రీనివాస్ మచ్చ కృషి చేస్తున్నారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, మృతదేహాన్ని త్వరగా భారతదేశానికి పంపించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. సాటా నాయకుల ప్రగాఢ సంతాపంరాకేష్ మృతి పట్ల సౌదీ అరేబియా తెలుగు సంఘం వ్యవస్థాపకులు మల్లేషన్ , రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ , సర్వాణి విద్యాధరణి సౌదీ అరేబియా కార్యవర్గ ప్రధాన సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంఘం తరఫున కృషి చేస్తామని శ్రీనివాస్ మచ్చ భరోసా ఇచ్చారు. అలాగే, ఈ విషయంలో అవసరమైన సహకారం అందిస్తున్న భారత రాయబార కార్యాలయం, రియాద్ మరియు భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం, జెద్దా , తెలంగాణ ప్రభుత్వానికి సౌదీ అరేబియా తెలుగు సంఘం తరఫున శ్రీనివాస్ మచ్చ వ్యవస్థాపకులు మల్లేషన్ కృతజ్ఞతలు తెలిపారు. మృతుని కుటుంబానికి సౌదీ అరేబియా తెలుగు సంఘం రియాద్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారికి అండగా నిలుస్తుందని స్పష్టం చేసింది.

జగిత్యాల వార్త



అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తాటిపర్తి జీవన్ రెడ్డి,దావ వసంత సురేష్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ చలిగల్,కన్నపూర్ గ్రామాలలో నిర్వహించిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఉత్సవాల్లో మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారిని దర్శించుకుని,వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు సమర్పించారు.అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని,నియోజకవర్గ ప్రజలకు సకల శుభాలు కలగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు గీత కార్మికుల వినతి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ సోమన్నపల్లి గ్రామానికి చెందిన గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణంతో పాటు గుడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి కావలసిన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు.గీత కార్మికుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారు.ఆలయ అభివృద్ధికి,భక్తుల సౌకర్యార్థం



అవసరమైన పనులకు తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ ప్రాంగణ సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సోమన్నపల్లి, సంఘంపల్లి గ్రామాలకు చెందిన గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో బిఆర్ఎస్ నేతలు జీవన్ రెడ్డి, దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం గోపాల్‌రావుపేట గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి,జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌లు గ్రామంలోని దేవి మండపాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ,గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దావ తిరుపతి,మాజీ వైస్ ఎంపీపీ జి.కె. మహేష్,ప్రముఖ నాయకులు లైశెట్టి గంగన్న,రౌతు రాజి రెడ్డి,లైశెట్టి లక్ష్మణ్,భారతపు గంగన్న,లైశెట్టి శేఖర్,ప్రశాంత్ రావు,బండారి మధు,ధర్మయ్య,భవానితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు,మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఎంపీ ధర్మపురి అరవింద్ నిధులతో తక్కళ్లపల్లి గ్రామానికి హైమాస్ట్ లైట్లు మంజూరు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ తక్కళ్ల పల్లి గ్రామానికి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుంచి హైమాస్ట్ లైట్లు మంజూరయ్యాయి. మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ డాక్టర్ బోగ శ్రావణి స్థానిక నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామాలలో రాత్రివేళల్లో మెరుగైన వెలుతురు కల్పించడంతో పాటు ప్రజల భద్రత,సౌకర్యం కోసం ఈ హైమాస్ట్ లైట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.తమ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఈ సందర్భంగా గ్రామస్థులు, పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కాశెట్టి తిరుపతి,స్థానిక కౌన్సిలర్ కల్లెడ ధర్మపురి, సురేష్,రాము,ఆముదరాజు,తక్కళ్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ కచ్చు మునిరాజు,బన్న సంజీవ్, గుర్రాల తిరుపతి రెడ్డి,పవన్ సింగ్,రవితేజ,బోగ నరేష్,శ్రీనివాస్,శ్రవణ్ ఇతర స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



దుర్గామాతా అమ్మవారిని దర్శించుకున్న జగిత్యాల రూరల్ ఎస్ఐ ఉమాసాగర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమాసాగర్ పోరండ్ల గ్రామంలోని శ్రీ దుర్గామాతా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎస్ఐకి దుర్గా భక్తి మండలి సభ్యులు,గ్రామ ప్రజలు సాదర స్వాగతం పలికారు.పూజా కార్యక్రమాల అనంతరం దుర్గా భక్తి మండలి ఆధ్వర్యంలో ఎస్ఐ ఉమాసాగర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉమాసాగర్ మాట్లాడుతూ ప్రజల ఆత్మీయ అనురాగాలే పోలీసు వ్యవస్థకు అసలైన బలాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.తమపై చూపిన ఆదరాభిమానాలకు గ్రామ పెద్దలకు,ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క హరీష్ పిఎసిఎస్ డైరెక్టర్ నాగిరెడ్డి గంగారెడ్డి,గ్రామ పెద్దలు పొగల్ల మధు రెడ్డి,బోడుగం బాపురెడ్డి,బోడుగం మల్లారెడ్డి,గూడ లింగారెడ్డి,పాలడుగు జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8వ వేతనంపై కమిటీ ఏర్పాటు చేయాలి

హెడ్ పోస్టాఫీసు ఎదుట గ్రామీణ తపాల ఉద్యోగుల నిరసన

అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త, అక్టోబర్ 15:

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం (ఏఐజీడీఎస్‌యూ) పిలుపు మేరకు గురువారం కరీంనగర్ హెడ్ పోస్టాఫీసు ఎదుట గ్రామీణ తపాల ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. 8వ వేతన సంఘానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ, గ్రామీణ తపాల ఉద్యోగుల కోసం ఇప్పటివరకు కమిటీ ఏర్పాటు చేయలేదని అన్నారు. వెంటనే కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బీట్



మెకానిజంపై పునరాలోచన చేయాలని కోరారు. అలాగే దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళనలను కొనసాగిస్తామని సుధాకర్ హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు లచ్చన్న, సుగుణాకర్‌తో పాటు గ్రామీణ తపాల ఉద్యోగులు రాజేందర్, అప్పర్, జగన్ రెడ్డి, శేఖర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

తాగునీరు, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

రిజర్వాయర్ల నీటిమట్టాలను ఎప్పటికప్పుడు

పర్యవేక్షి ంచాలి

సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక

రూపొందించాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ , ప్రభాతవార్త :

ఎల్‌నినో నేపథ్యంలో తలెత్తే పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. తాగునీటి సరఫరాకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యలు తలెత్తిన తర్వాత స్పందించడం కాకుండా, సమస్యలు ఏర్పడే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి పరిష్కార మార్గాలను సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు.గురువారం ఐడీఓసీలోని కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో నేపథ్యంలో జిల్లాలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, వివిధ శాఖల సన్నద్ధతపై చర్చించారు. ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ, భూగర్భజల శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రిజర్వాయర్ల నీటిమట్టాలపై నిరంతర పర్యవేక్షరిజర్వాయర్లలో నీటిమట్టాలను ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి అవసరాలకు సరిపడా నీరు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. నీటి నిల్వలు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. నీటి లభ్యతపై నిరంతరం సమీక్షి స్తూ, సమస్యలు తలెత్తే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలురానున్న



రోజుల్లో తాగునీటి అవసరాలు, నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. నీటి ఎద్దడి ఏర్పడే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దువిద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయ అవసరాలు, నీటి సరఫరా వంటి కీలక అంశాలను దృష్టిలో ఉంచుకుని శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిఎక్కడ సమస్య తలెత్తే అవకాశం ఉందో గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, దాని అమలుపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పక్కా ప్రణాళికలతో రావాలిఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన చర్యలపై వచ్చే గురువారం మరోసారి సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. అప్పటిలోగా ప్రతి శాఖ అధికారి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని రావాలని ఆదేశించారు. సమస్యలను ముందుగానే గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు.

భారతరత్న అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివి

. బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం...

కరీంనగర్ ప్రభాతవార్త :

భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా విచ్చేసి, అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాయిని మల్లేశం , మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ముజీబ్ లు మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కేవలం ఒక శాస్త్రవేత్త మాత్రమే కాదని, కోట్ల మంది యువతకు రోల్ మోడల్, నిరుపమాన దేశభక్తుడని కొనియాడారు. దేశ ప్రగతికి యువత శక్తి ఎంతో కీలకమని నమ్మిన కలాం , విద్యార్థుల్లో ఉన్నతమైన ఆలోచనలు



నింపడానికి తన జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు,దేశ రక్షణ కోసం అబ్దుల్ కలాం చేసిన కృషి మరువ లేనివన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, సమీయుల్లా అహ్మద్, సైద్, ఫయాజ్, అబూ బకర్, అమెర్, రౌఫ్,తదితరులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

చికిత్స పొందుతున్న బాధిత జర్నలిస్ట్ లు ఆసుపత్రిలో పలువురి పరామర్శ

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పోలీసుల చేతిలో థర్డ్ డిగ్రీకి గురై పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ లు పొత్తూరి శేఖర్, రాతిపల్లి సంపత్‌లను పలు రాజకీయ పార్టీల, ఉద్యమ సంస్థల, జర్నలిస్ట్ సంఘాల నాయకులు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను భయపెట్టడం, బెదిరించడం, దాడులకు పాల్పడడం సరికాదన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు. పరామర్శించిన వారిలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్, టీయుడబ్లుజే రాష్ట్ర నాయకులు గోపాలకృష్ణ, టీఎస్జెఏ జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, టీఏవైఎస్ జిల్లా అధ్యక్షుడు కాదాసి ప్రభాకర్, డిఎస్పి జిల్లా అధ్యక్షురాలు కీర్తన, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ తదితరులు ఉన్నారు.

కరీంనగర్ వార్త

తెలంగాణ సంస్కృతికి చిహ్నం బతుకమ్మ

కొత్తపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నమైన పూలపండుగ బతుకమ్మ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక సాధారణంగా ఎంగిలి పూలతో మొదలైన బతుకమ్మ వేడుకలు 9వ రోజు సద్దుల బతుకమ్మతోముగిసే సాంప్రదాయంతెలంగాణ వ్యాప్తంగా ఉంటుంది కానీ దీనికి భిన్నంగా వేములవాడ తరహాలో కొత్తపల్లి మండలం బావుపేట కాజీపూర్ మొదలగు గ్రామాలలో 7 వ రోజునే సద్దుల బతుకమ్మ జరుపుకునే ఆనవాయితీ కొత్తపల్లి మండలం లోని బావుపేట కాజీపూర్ లలో ఉన్నది ఇలాంటి సాంప్రదాయం ఉన్నందున శుక్రవారం జరగనున్న బతుకమ్మ వేడుకలకు స్థానిక నాయకులు అధికారులు ఇందుకు అనుగుణంగా ఏర్పాటు చేశారు ప్రకృతి ఆరాధనకు సాక్ష ్యం బతుకమ్మ ప్రకృతి ఆరాధనలో భాగంగా రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పూజించే ఆడపడుచుల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ పండుగ అని ఏడవ రోజున సద్దుల బతుకమ్మ జరుపుకునే బావు పేట కాజీపూర్ ఆడపిల్లలకు మహిళలకు ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కొత్తపల్లి మండలంలోని ప్రజలు గౌరమ్మ ఆశీర్వాదంతో సుభిక్షంగా ఉండాలని వేడుకుంటున్నట్లు కొత్తపల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ తెలిపారు.

జర్నలిస్టుల అక్రమ అరెస్టు, చిత్రహింసలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.



బాధిత జర్నలిస్టులను పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే.

కరీంనగర్, ప్రభాతవార్త :

ప్రజా సమస్యలపై వార్తా కథనాలు రాశారన్న కక్షతో జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేయడాన్ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన 'ఎక్ దమ్' దినపత్రిక ఎడిటర్ పాతూరి శేఖర్, బ్యూరో ఇన్‌ఛార్జ్ సంపత్‌లను రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీర్‌రావుపేట ఎస్సై శ్రీకాంత్ అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత జర్నలిస్టులను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శుక్రవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ.. పత్రికల్లో వార్తా కథనాలు ప్రచురించారనే కోపంతో పోలీసులు చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం గర్హనీయమన్నారు.ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభమైన పత్రికా రంగాన్ని అణచివేసే ప్రయత్నం చేయడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా, వారిని శారీరకంగా చిత్రహింసలకు గురిచేయడం పోలీసు వ్యవస్థకే మచ్చ అని మండిపడ్డారు. బాధ్యులైన అధికారులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రేమ్ కుమార్, రామస్వామిలతో పాటు పలువురు స్థానిక నాయకులు, విలేకరులు పాల్గొన్నారు.

ఉదారత చాటుకున్న 20వ వార్డు కౌన్సిలర్

దామెర అనూష అనురాగ్ దంపతులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ, విజయదశమి (దసరా) పండుగలను పురస్కరించుకుని 20వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దామెర అనూషఅనురాగ్ దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. వార్డు పరిధిలోని మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు, అంగన్ వాడి టీచర్లకు, ఆయాలకు, ఆశా వర్కర్లకు పండుగ కానుకగా వారు నూతన వస్త్రాలను ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దామెర అనూష అనురాగ్ మాట్లాడుతూ.. సమాజానికి, వార్డు ప్రజలకు నిరంతరం అమూల్యమైన సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులు, ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లు, పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న అంగన్ వాడి సిబ్బంది సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. నిరంతరం శ్రమించే వారి ముఖాల్లో సంతోషం చూడటమే తమకు నిజమైన పండుగ అని స్పష్టం చేశారు. బతుకమ్మ, దసరా పండుగలను వార్డు ప్రజలందరూ



ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షి ంచారు. పండుగ పూట తమను గుర్తుపెట్టుకుని కానుకలు అందించడం పట్ల కార్మికులు, సిబ్బంది తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఏ అవసరం వచ్చినా అండదండగా నిలుస్తూ, నిరంతరం పేదవారి సంక్షేమం కోసం పరితపించే దామెర అనూషఅనురాగ్ దంపతులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా వర్కర్లతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువే

కేసీఆర్‌కు పేరు వస్తుందనే నీళ్లివ్వట్లేదు

బిఆర్ఎస్ నేత బండ శ్రీనివాస్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితులు ప్రకృతి వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువేనని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం హుజురాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వందలాది క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రం పాలవుతున్నా దానిని మళ్లించడంలో ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళిక లేదన్నారు. మాజీ సిఎం కేసీఆర్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న భయంతోనే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని తరలించే అవకాశం ఉన్నా ప్రభుత్వం ఆ పని చేయడం లేదని, తద్వారా రైతులకు తీరని అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇచ్చామని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో బొగ్గు నిల్వలు ఉన్నా ప్రభుత్వ చేతగానితనం వల్ల వేసవికి ముందే కరెంటు కోతలు



మొదలయ్యాయని విమర్శించారు. విద్యుత్ కోతల వల్ల మోటార్లు కాలిపోయి రైతులు నష్టపోతున్నారని, ప్రజలు, వ్యాపారులు మళ్లీ ఇన్వర్టర్లపై ఆధారపడే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కరెంటు, సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను గాలికి వదిలేసి ఢిల్లీ పర్యటనలకే ప్రాధాన్యమిస్తున్న కాంగ్రెస్ నాయకులు తమ తీరు మార్చుకోకపోతే, వచ్చే ఎన్నికల్లో ప్రజలు, రైతులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్, ఇరుమళ్ల సురేందర్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, కటుకూరి మల్లారెడ్డి, వర్తినేని రవీందర్ రావు, తాళ్లపల్లి శ్రీనివాస్, గఫార్, ధనవర్ష రాజు, ఆర్కే రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రావణాసుర వధను రద్దు చేయాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:దసరా పండుగ సందర్భంగా రామ్‌లీలా పేరుతో నిర్వహించే రావణాసుర దహనం కార్యక్రమాన్ని రద్దు చేయాలని బిసి ఉద్యమ వేదిక, తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రావణాసురుడి బొమ్మలో బాంబులు, టపాకాయలు ఏర్పాటు చేసి భారీ శబ్దాలతో పేల్చడం వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందని, శబ్ద కాలుష్యం పెరగడంతో పాటు కొందరి మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజాధనాన్ని ఇటువంటి కార్యక్రమాలకు దుర్వినియోగం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. వినతిపై మున్సిపల్ అధికారులు సానుకూలంగా



స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యమ వేదిక మండల కన్వీనర్, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ సాదుల రవీందర్ బాబు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వేల్పుల రత్నం, బాబు జగ్జీవన్‌రావు జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మట్టెడ ప్రకాష్, సామాజిక ఉద్యమ నాయకుడు వేల్పుల ప్రభాకర్, బిసి నాయకులు కొలిపాక సారయ్య, కొలిపాక సమ్మయ్య, కే. రాజేందర్, టి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

డివైఎఫ్ఐ తెలంగాణ 3వ రాష్ట్ర మహా సభల పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

:యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ డిమాండ్ చేశారు.ఈ నెల 24, 25, తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరగనున్న డివైఎఫ్ఐ తెలంగాణ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గురువారం జమ్మికుంట మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు సాయి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జమ్మికుంట స్థానిక గాంధీ చౌరస్తాలో డివైఎఫ్ఐ తెలంగాణ 3వ రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నరేష్ పటేల్ మాట్లాడుతూ, నేడు దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, యువత చదువులు పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నా తగిన అవకాశాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇస్తున్నప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య



అందించాలని కోరారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి హక్కులను పరిరక్షి ంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.యువత సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ రాబోయే రాష్ట్ర మహాసభల ద్వారా భవిష్యత్ ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించనుందని తెలిపారు. యువతను చైతన్యవంతం చేసి నిరుద్యోగ సమస్యపై ఐక్య పోరాటాలను నిర్మించడమే డివైఎఫ్ఐ లక్ష్యమని పేర్కొన్నారు.జమ్మికుంట మండలంలోని యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో డివైఎఫ్ఐలో భాగస్వాములై యువత హక్కుల సాధన కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 24, 25, తేదీలలో ఇబ్రహీంపట్నంలో జరిగే డివైఎఫ్ఐ తెలంగాణ 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని నరేష్ పటేల్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముద్దమల్ల జేశ్వంత్ ,అబ్రార్, తాటికంటి రంజిత్ ,సిద్దు,రావణ్.మహేష్,అనిల్,అంజి,అమృత్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



తహశీల్దార్ కార్యాలయంలో నాగుపాము కలకలం



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఉదయం నాగుపాము ప్రత్యక్షమై తీవ్ర కలకలం సృష్టించింది. కార్యాలయ అటెండర్ సమ్మయ్య ఉదయం తలుపులు తెరుస్తుండగా, వరండాలో నాగుపాము కనిపించింది. దాన్ని బయటకు పంపించేందుకు ప్రయత్నించగా.. అది నేరుగా రికార్డు రూమ్‌లోకి వెళ్లి దాక్కుంది. దీంతో అప్రమత్తమైన అటెండర్, అప్పటికే పనుల నిమిత్తం వచ్చిన అర్జీదారులతో పాటు సిబ్బందిని ఎవరినీ లోపలికి వెళ్లకుండా నిలిపివేశారు. వెంటనే స్నేక్ క్యాచర్ అష్టలక్ష్మకు సమాచారం అందించారు. ఆయన అక్కడికి చేరుకుని చాకచక్యంగా నాగుపామును పట్టుకుని నిర్మానుష్య ప్రాంతంలో విడిచిపెట్టడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు

విద్యానగర్‌లో ఘనంగా చండీ హోమం

ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్ చంద్



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పట్టణంలోని విద్యానగర్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ వి. నవీన్ చంద్ (ఐపిఎస్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మంచికట్ల వైష్ణవిమురళి, దామెర అనూషఅనురాగ్, గురుస్వామి బుర్ర నటరాజ్, ఎల్.వి. అర్జున్‌లతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఆర్ ఐ గడ్డం శంకర్

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను జమ్మికుంట ఆర్ఐ గడ్డం శంకర్ నందర్శించారు. జమ్మికుంట తహసీల్దార్ గడ్డం సుధాకర్ ఆదేశాల మేరకు గడ్డం ఆర్ ఐ గడ్డం శంకర్ గురువారం శుక్రవారం రోజులలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్స్ వారి వారి పోలింగ్ స్టేషన్లలో ఓట్సర్ లిస్టులతో కొత్తగా ఓటర్ నమోదు చేసుకునేవారు నమోదు చేసుకొనుటకు అందుబాటులో వుంటారనీ తెలిపారు.ఓటర్ లిస్టులో ఏమైనా తప్పు ఒప్పులు ఉంటే సరి చేసుకొనుటకు ఫారం 7, ఫారం 8,ద్వారా సరిచేసుకొనుటకు అవకాశం కలదనీ దీనిని తప్పకుండ ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు.

గంగానగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

వేడుకల్లో పాల్గొన్న కందుల సంధ్యారాణి

గోదావరిఖని,ప్రభాత వార్త: గోదావరిఖనిలోని గంగానగర్ మిలీనియం క్వార్టర్స్‌లో గోల్డీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. దుర్గామాత ఆలయం వద్ద నిర్వాహకుడు రంజిత్ ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సందడిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతి ఆరాధనకు, మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి బతుకమ్మ వేడుకలు ప్రతిబింబమని అన్నారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహిళలను ఒకచోట చేర్చి సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించిన గోల్డీ ఈవెంట్స్ నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని



బతుకమ్మ పాటలు, ఆటలతో సందడి చేశారు. దీంతో మిలీనియం క్వార్టర్స్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.కార్యక్రమంలో కే. శంకర్, ప్రతాపరెడ్డి, చందర్‌రావు, లింగయ్య, భవాని కమిటీ సభ్యులు లింగమూర్తి, నాని, అశోక్, మహేష్, రాజగోపాల్, శ్రావణ్, విక్రమ్, రాజు సింగ్, నాగార్జున, సోనూ, సాయి, అభి, నిఖిల్, సందీప్, అరుణ్, బంటి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

భారతదేశాన్ని, దేశ ప్రజలను ప్రేమించి అనేక సంస్థలు స్థాపన

కరువుల్లో క్రైస్తవ మిషనరీల సేవలను చాటిచెప్పిన పుస్తకం ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త: కరువు కాలంలో క్రైస్తవ మిషనరీలు అందించిన సామాజిక సేవలను చరిత్ర ఆధారాలతో వివరించిన పల్లె శాంతిరాజ్ రచించిన 'కరువులో క్రైస్తవ మిషనరీల కార్యాల్ము పుస్తకాన్ని బుధవారం పెద్దపల్లిలో ఆవిష్కరించారు. గోదావరి ప్రాంతానికి చెందిన కలువరి సువార్త చర్చి సండే స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇండియా మిషన్ పాఠశాలలో నిర్వహించగా, మిషనరీ దంపతుల కుమార్తె సుశీల ధనుంజయ రెడ్డి ప్రార్థన చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత పల్లె శాంతిరాజ్ మాట్లాడుతూ 18, 19వ శతాబ్దాల్లో భారతదేశంలో సంభవించిన కరువుల సమయంలో క్రైస్తవ మిషనరీలు చేపట్టిన సేవా కార్యక్రమాలను సాక్ష్యాధారాలతో పుస్తకంలో వివరించినట్లు తెలిపారు. బ్రిటిష్ పాలకులు దేశాన్ని దోపిడీ చేస్తున్న కాలంలోనూ మిషనరీలు భారతదేశాన్ని, దేశ ప్రజలను ప్రేమించి అనేక సంస్థలను స్థాపించారని పేర్కొన్నారు. కరువు బాధితులకు అన్నదానం, పోషకాహారం అందించడంతో పాటు విద్యకు దూరమైన పిల్లలకు చదువు కల్పించారని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆసుపత్రులను నిర్మించి



సామాజిక సేవ ద్వారా దేశంపై తమకున్న ప్రేమను చాటుకున్నారని వివరించారు. ఈ సమ్మేళనంలో సండే స్కూల్ పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్లు అశోక్, శ్యామ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు దివాకర్, కాంగ్రెస్ నేత పెద్దెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



దసరా ఏర్పాట్ల పరిశీలన..

సింగరేణి స్టేడియాన్ని సందర్శించిన మేయర్

గోదావరిఖని, ప్రభాతవార్త: దసరా ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి సినీ కళాకారుడు శివారెడ్డితో కలిసి బుధవారం సాయంత్రం సింగరేణి స్టేడియాన్ని సందర్శించారు. ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం లలిత్ కుమార్ ,కార్పొరేటర్లు బాలసాని తిరుపతి ,తాళ్లపల్లి యుగంధర్ ,అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, ఏసీపి మడత రమేష్, పలువురు కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధితులు పాల్గొన్నారు.

ఈ నెల 18న సింగరేణి సద్దుల బతుకమ్మ సంబరాలు



గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి రామగుండం ఏరియా–1 ఆధ్వర్యంలో ఈ నెల 18న ఆదివారం సాయంత్రం గోదావరి కళా ప్రాంగణం, జీఎం కాలనీ గ్రౌండ్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు, ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించనున్నట్లు అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సొలేషన్, లక్కీ డ్రా బహుమతులు అందజేయనున్నారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని యాజమాన్యం కోరింది.



యాదవ సంఘ అధ్యక్షుడికి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఇటీవల యాదవ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సందనవేణి మహేష్ ను గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, గ్రామ పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు సందవేణి మహేష్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ తొగరు శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన యాదవ సంఘం అధ్యక్షుడు, సభ్యులు సంఘ అభివృద్ధికి, కుల ఐక్యతకు కృషి చేయాలని సూచించారు.యాదవ సంఘం అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సంఘ సభ్యులు ఐకమత్యంతో ముందుకు సాగుతూ సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తీగల అశోక్,పెసరు లచ్చయ్య,కళ్లెపెల్లి స్వామి, కళ్లెపెల్లి మహేందర్‌తో పాటు నాయకులు బుర్ర మహేష్, రంగు రాజకుమార్,సంకెంద్ల చంద్రయ్య,నల్లల నరేష్,బొడ్డు కనకయ్య,దాడి మల్లయ్య,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు స్థలం చదును..



జూలపల్లి,ప్రభాతవార్త గ్రామ పంచాయతీ పరిధిలో బతుక మ్మ పండుగ సందర్భంగా మహిళ లు బతుకమ్మ ఆడేందుకు అనువ ుగా ఉండే ప్రదేశాలను సిద్ధం చేసే పనులను సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు. గ్రామంలోని చెరువు వద్ద,హైస్కూల్ వద్ద ఉన్న బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో చదును చేసే పనులు చేపట్టారు. ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా ప్రదేశాలను శుభ్రపరిచి,చదును చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పండుగ ఏర్పాట్లలో భాగంగా ఈ పనులు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,వార్డు సభ్యులు సంగెం లత వేణుగోపాల్,మడ్డి నరేష్,గుజ్జేటి కుమార్,గోడిసెల కిట్టు,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త





సింగరేణి కార్మికులకు అన్నప్రసాదం పంపిణీ

గోదావరిఖని,ప్రభాత వార్త: సింగరేణి ఆర్జీ1, 2 ఇంక్లైన్ మైన్‌లో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. సింగరేణి కార్మికుల శ్రమ, అంకితభావం తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి కీలకమని, వారి సంక్షేమం, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమివ్వాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ పింగళి అజమ్, బీఎంఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు పెంచాల వెంకటస్వామి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ పోతారం విజయ్, కోఆర్డినేటర్ ఆకుల కోటేష్, నాయకులు సారంగపాణి, హరిణ్ పటేల్, అచ్చే సాయి, జక్కన బాలు, ఎరుకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలు

జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 02 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు ఉదయం 10వ తరగతిలో 64 మంది అభ్యర్థులకు గాను 53 మంది (83), ఇంటర్మీడ యట్‌లో 104 మందికి గాను 88 మంది (85) హాజరయ్యారని పేర్కొ న్నారు. మధ్యాహ్నం జరిగిన పదో తరగతి పరీక్షకు 3 మంది అభ్యర్థు లకు గాను 2 మంది (67), ఇంటర్మీడియట్ పరీక్షకు 11 మందికి గాను 7 మంది (64) హాజరైనట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద వెల్లడించారు.

17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక

పనుల్లో నాణ్యత పాటించాలి: డిఆర్ డిఓ, ఎంపీడీవో.

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీడీవో వి. అనిల్ రెడ్డి అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 17వ విడత సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందాలు చేపట్టిన తనిఖీల వివరాలు, గ్రామాల వారీగా సేకరించిన నివేదికలను ప్రజావేదికలో వెల్లడించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఓ మల్లేశం, ఎంపీడీవో అనిల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనిదినాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలు పనులు చేసిన వివరాలకు సంబంధించిన మస్టర్లను గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రతి వారం పరిశీలించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద చేపట్టిన పనుల వద్ద నేమ్ బోర్డులు ఏర్పాటు చేయని చోట నెల రోజుల్లోగా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఆర్‌డీఓ మల్లేశం, అంబుడ్స్‌పర్సన్, క్యూసీ, హెచ్‌ఆర్ ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు గోలి లింగారెడ్డి, రంగు మల్లేశం గౌడ్, ఇతర సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.



మున్సిపల్‌లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక మహిళ లు అందరూ జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు, తెలంగాణలో అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ మాత్రమే అని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రాత్రి సద్దుల బతుకమ్మ ముందస్తు వేడుకలు చొప్పదండి మున్సిపల్ లో మహిళా కౌన్సిలర్లు, పెద్ద ఎత్తున మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి తీసుకు వచ్చి పాల్గొని ఆట పాటలతో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్ లు కొట్టె సునిత అశోక్, చిల్ల అర్చన శ్రావణకుమార్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, కొత్త సుమలత గంగారెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్ ల తో పాటు పెద్ద ఎత్తున మహిళలు



పాల్గొన్నారు. కౌన్సిలర్‌లు కనుమల్ల రాజశేఖర్, వాలుగొత్తుల సురేష్, పిట్టల వెంకటేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ సభ్యులను కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకోవడం అభినందనీయం

చొప్పదండి,ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ సభ్యులు దూస అనసూర్య కైలాసపతి, మహేశుని సంధ్య మల్లేశం లను చొప్పదండి పట్టణ మున్సిపాల్ కో ఆప్షన్ సభ్యులు గా ఏక గ్రీవంగాఎన్నుకున్నారు. వారిని గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ క్యాబినేట్ సెక్రటరీ వల్లాల క్రిష్ణహరి, కోశాధికారి కొల్లూరి ఆనందం మాట్లాడుతూ మన లయన్స్ క్లబ్ సభ్యులకు నామినేట్ పదవులు ఇవ్వడం చాలా అభినందనీయం అన్నారు. ఈ ఎన్నికకు పూర్తిగా సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు, కౌన్సిలర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మైక్రో మెంబర్స్ తొడుపునూరి లక్ష్మయ్య, పెద్ది లక్ష్మి కాంతం, తొడుపునూరి సత్యనారా యణ, మామిడి రాజేష్ పవార్, నలుమాచు సుధాకర్, పాత శ్రీనివాస్ కోడూరి క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

రైతులు తక్కువ నీటి వాడకం పంటలు వేయాలి

వ్యవసాయ శాస్త్రవేత్త స్వాతి

చొప్పదండి,ప్రభాతవార్త: వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, ఆత్మ, వ్యవసాయ శాఖ సమన్వయం తో గురువారం చొప్పదండి మండలం వెదురు గట్ట గ్రామం , రైతువేదిక లో వరిలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ కేంద్రం, పొలాస, జగిత్యాల జిల్లా నుండి కీటక శాస్త్రవేత్త డాక్టర్ స్వాతి వరిలో ప్రస్తుతం ఆశించే చీడపీడల యాజమాన్యం, యాసంగి లో ఎల్ నినో ప్రభావం ఎక్కువ వుండటం వలన పంట మార్పిడి చేసి తక్కువ నీటితో సాగయ్యే పంటలు సాగు చేయగలరు అని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవ సాయ అధికారి అంజిత్ కుమార్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎం.సమత, ఆత్మ బిటిఎం స్రవంతి, సంపత్ , రైతులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో మైనార్టీలకు సముచిత స్థానం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలకు సముచిత స్థానం ఉంటుందని, ముఖ్యంగా పదవుల్లో అన్ని వర్గాలకు న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు చొప్పదండి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గా ఏక గ్రీవంగా నస్రీన సుల్తానా చాంద్ పాషా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలుపుతూ నస్రీనా సుల్తానా చాంద్ పాషా ఘనంగా సన్మానించి సత్కరించారు.

ఎల్‌నినో వల్ల రైతులు వరికి బదులు ఆరుతడి పంటలే వేసుకోవాలి

పోతారం పాక్స్ చైర్మన్ కొల్లూరి గంగాధర్



మల్యాల, ప్రభాతవార్త; దేశవ్యాప్తంగా నెలకొన్న ఎల్ నినో తెలంగాణ రాష్ట్రంలో కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నందున రైతులు రాబోయే రబీ సీజన్ లో వరి సాగు కు ప్రత్యామ్నాయంగా ఆరు తడి పంట కు వేసుకోవాలని మల్యాల మండలం పోతారం సింగిల్ విండో చైర్మన్ కొల్లూరి గంగాధర్ రైతులను కోరారు, బుధవారం ఆయన మాట్లాడు తూ, ఇప్పటికే ఖరీఫ్ లో తగినన్ని వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, రాబో యే యాసంగి లో రైతులు నీటి కష్టాలు లేకుండా వరి సాగుకు బదులు ఇతర ఆరుతడి పంటలైన కూరగాయలు లేదా ఉద్యాన పంటలను వేసుకో వాలని సూచించారు, రాబోయే ఎనిమిది నెలలు సాగు నీరు తోపాటు తాగు నీరు, విద్యుత్ పై ఎల్ నినో ప్రభావం చూపనుందని, ప్రభుత్వం ఈ మేరకు రైతులను చైతన్యపరిచేందుకు సమయతమవుతుందని, ఈ క్రమంలో రైతులు ఇప్పటి నుండే ఆరుతడి పంటలపై అవగాహన చెందాలని ఆయన అన్నారు, ఎట్టి పరిస్థితుల్లో రైతులు తొందరపడి వరి సాగు చేయకుండా ఆరు తడి పంటల సాగుపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు

కోఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికై పద్మశాలి కుల బాంధవులకు ఆత్మీయ సన్మానం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మున్సిపాలిటీ కోఆప్షన్ ఎన్నికల్లో సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పద్మశాలి కుల బాంధవులు మహేశుని సంధ్య మల్లేశం, దూస అనసూర్యకైలాసపతి ల గురువారం చొప్పదండి పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అనుమల్ల సత్యం ఆధ్వర్యం లో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా సన్మానం చేశారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ రెండు కో ఆప్షన్ సభ్యులను పద్మశాలి సమాజానికి ఇవ్వడం పద్మశాలి సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు సమాజ అభివృద్ధికి పాటు పడాలన్నారు. మాపై నమ్మకంతో పద్మశాలి కుల బాంధవులను కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం తరపున వారికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు అనుమండ్ల మహేష్, కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండె రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒల్లాల కృష్ణహరి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బూర్ల రాజేశం, కార్మిక సంఘం అధ్యక్షులు ఎలిగేటి కృష్ణహరి, వర్తక సంఘం అధ్యక్షులు సిరిపురం ప్రేమ్ కుమార్, మాజీ కుల సంఘం అధ్యక్షులు కొక్కుల ఇస్తారి, సామల రాజు, సీనియర్ నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య మాజీ సింగిల్ విండో చెర్మెన్ క్యాతం పురుషోత్తం, మాజీ వార్డ్ సభ్యులు దూస రమేష్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకట రమణ, ముఖ్య సలహాదారులు మంచికట్ల మల్లేశ్, సంఘం నాయకులు ఎన్నం మునిందర్, ఒల్లాల జగన్, దండె లింగన్న, దూస రాము, పెంటి భూమయ్య,ఒల్లాల నగేష్, జక్కని మల్లేశం, చెట్టిపెల్లి శ్రీనివాస్, తుమ్మ చంద్రశేఖర్, పొరండ్ల నితీష్, కళ్యాణపు శ్రీనివాస్,క్రాంతి. రాజు, దండె సురేష్, అడిగొప్పుల రాజేశం,గోరంటల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త





స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలం లోని భూపాల పట్నం గ్రామంలో గురువారం భూభారతి రీ సర్వే, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం సర్పంచ్ సంజీవ్ అధ్యక్షతణ లో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న తహసీల్దార్ పి. నవీన్ కుమార్, ఇట్టి కార్యక్రమం లో అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ రావు, డిప్యూటి ఇన్స్పెక్టర్ రమణయ్య చొప్పదండి సింగల్ విండో చైర్మెన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ చందు మున్సిపల్ వైస్ చైర్మన్ గంగన్న, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, వెంకటేష్, మాజీ సర్పంచులు సుధాకర్ గౌడ్,డేవిడ్, ఉప. సర్పంచ్ నరేష్ మాజీ ఉప సర్పంచ్ కిట్టు గౌడు, కొలిమికుంట ఉప సర్పంచ్ మల్లేశం , మాజీ వైస్ ఎం పి పి మునగాల చందు గౌడ్, సర్వేయర్, శ్రీనివాస్, గిర్దావార్ 2 త్రిపాల్ సింగ్, గ్రామపాలన అధికారులు తిరుపతి, జెట్టి శ్రీనివాస్, మమత, ఎ ఇ ఒ సంపత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఊపిరి పోసిన కెసిఆర్

ఎమ్మెల్యే గంగుల కమలాకర్

చొప్పదండి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు జీవం పోసింది మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్ మాత్రమేనని, మళ్ళీ కె సి ఆర్ పాలననే తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఈ మేరకు యువజన సంఘాల సమితి అధ్యక్షులు, రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కార్యకర్తలు ధైర్యం తో ముందుకు సాగాలని, రానున్నది మన ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో మారం యువరాజ్ యాదవ్, గాండ్ల లక్ష్మణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



మహిళలకు టిఫిన్ బాక్సుల అందజేసిన కమిషనర్

చొప్పదండి,ప్రభాతవార్త: సద్దుల బతుకమ్మ పండుగ ను పురస్కరించుకొని గురువారం మహిళలకు సత్తు తో కూడిన టిఫిన్ బాక్సుల ను చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, సి డి పి ఒ నర్సింగారాణి, మున్సిపల్ మేనేజర్ మాలతి, కౌన్సిలర్లు చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, కొత్త సుమలత గంగారెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్, హెల్త్ ఇన్స్పెక్టర్ మహేష్, జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి, టి ఎం సి అనిత, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ నస్రత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

రుద్రంగి మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

రుద్రంగి ప్రభాత వార్త

:రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, వారికి అవసరమైన మోలిక సదుపాయాలను కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో సుమారు రూ.42 లక్షలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం విప్ మాట్లాడుతూ.. రుద్రంగి మార్కెట్ యార్డులో మోలిక సదుపాయాల కల్పనకు మరో రూ.70 లక్షలకు పైగా నిధులతో పనులకు టెండర్లు పూర్తయ్యాయని వెల్లడించారు. త్వరలోనే ఈ పనులకు భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి సంబంధించి ప్రస్తుతం ట్రెజరీలో సుమారు రూ.5 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మరో రూ.కోటి నిధులు రావాల్సి ఉందని చెప్పారు. మొత్తంగా రూ.6 కోట్లకు పైగా నిధులతో రుద్రంగి మార్కెట్ పరిధిలోని రైతులకు మెరుగైన మోలిక సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ నాయకత్వంలో రూ.76 వేల కోట్ల రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉచిత విద్యుత్ అందించడంతోపాటు వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ పథకం కింద సుమారు 25.25 లక్షల కుటుంబాలకు రూ.20,650 కోట్ల మేర ప్రయోజనం కల్పించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6,200 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నామని చెప్పారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించడం ద్వారా రైతులకు భరోసా కల్పించామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు



తీసుకుంటోందని పేర్కొన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించడం ద్వారా రైతులకు లోవోల్టేజీ సమస్యలు లేకుండా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ఇప్పటివరకు 19 ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రుద్రంగిలో 132/33 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. రుద్రంగిలో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి పనులను మరో నెల రోజుల్లో పూర్తి చేసే అవకాశం ఉందని ఆది శ్రీనివాస్ తెలిపారు. సుమారు రూ.46 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. అలాగే 8 ఎకరాల స్థలంలో 8 వేల నుంచి 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థంతో గోదాం నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని వెల్లడించారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సుందరీకరణ పనులతోపాటు బతుకమ్మ పండుగ సందర్భంగా ఐదు ప్రాంతాల్లో బతుకమ్మ తెప్పల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో పుష్పలత, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, కార్యదర్శి సరోజన, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు గట్ల మీనయ్య, నాగం కుమార్ నాయకులు గడ్డం శ్రీనివాస్, కొమిరె శంకర్, తర్రె మనోహర్, తర్రె లింగం, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వేములవాడలో బతుకమ్మకు సర్వం సిద్ధం

34 లక్షలతో ఏర్పాట్లు

బతుకమ్మ నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

వేములవాడ ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను వేములవాడలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ నిమజ్జనోత్సవం కోసం సుమారు రూ.34 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. రాజన్న సన్నిధిలో ఏడు రోజులపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ప్రత్యేకతగా పేర్కొన్నారు.మూలవాగు వద్ద నిమజ్జనానికి విశాలమైన ప్రదేశాన్ని సిద్ధం చేయడంతోపాటు ప్రత్యేక లైటింగ్, బతుకమ్మ గార్డెన్‌ను సుందరంగా



తీర్చిదిద్దినట్లు తెలిపారు. నిమజ్జనోత్సవానికి 35 వేల మందికి పైగా మహిళలు, భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తు, తాగునీరు, ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.బతుకమ్మ ఆడబిడ్డల పండుగ అని, తెలంగాణ సంస్కృతి, ప్రకృతి పరిరక్షణకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలను మహిళలు ఉత్సాహంగా నిర్వహించుకోవాలని ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

నేడే సద్దుల బతుకమ్మ వేడుకలు

తీరొక్క పూలతో మహిళల ఆట పాట.

.34 లక్షలతో ఏర్పాట్లు పూర్తి.

.వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలో నేడు సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. బతుకమ్మ పండగకు 34 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో భారీ ఏర్పాట్లు చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఆడుకునేందుకు బతుకమ్మ తెప్ప వద్ద వాగును చదును చేయించారు. భారీ విద్యుత్ దీపాలను అమర్చారు. బతుకమ్మ తెప్పకు రంగులు అద్దారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో గుంతలను మొరం తో పూడ్చి వేశారు. వాగులో బతుకమ్మ తెప్ప వద్ద మహిళలు బతుకమ్మ నిమజ్జనం చేసుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ పండుగ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పనులను పర్యవేక్షించారు. మహిళలు ఎంతో ఇష్టంతో జరుపుకునే బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.వేములవాడలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకత..బొడ్డెమ్మ పండుగ ఏడు రోజుల అనంతరం పెత్రమాస తో ఆరంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఏడు రోజుల కార్యక్రమాలు ఒక్కోరోజు ఒక్కో ప్రత్యేకతను సంతరించుకుంటాయి. తెలంగాణ రాష్ట్రమంతటా తొమ్మిది రోజులకు సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. వేములవాడ లో ఏడు రోజులకే బతుకమ్మ పండుగ జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ ఉంది. ఏడు రోజుల



బతుకమ్మ పండుగ లో మొదట ఆరు రోజులు ఇంటి దగ్గరే బతుకమ్మ ఆడి వేములవాడ రాజన్న ఆలయ ధర్మగుండం లో నిమజ్జనం చేస్తారు. ఏడవ రోజు సద్దుల బతుకమ్మను వేములవాడ మూల వాగులో నిమజ్జనం చేస్తారు.ఆత్మీయ అనుబంధాలు చాటే బతుకమ్మ పండుగ..ఆత్మీయత అనుబంధాలను చాటిచెప్పే బతుకమ్మ పండుగకు కులవర్గ ప్రాంతీయ తత్వాలకు అతీతంగా పిల్లలు పెద్దలు కలిసి చేసుకునే విశిష్టత బతుకమ్మ పండుగకు లభిస్తుంది. పసుపు కుంకుమలను పడతులు పది కాలాలపాటు పచ్చగా ఉండాలని కోరుతూ గౌరీదేవికి పూజలు చేస్తారు. సాంప్రదాయ బద్ధంగా ఆనందోత్సవాల మధ్య ఏడు రోజులపాటు ఎంతో కళాత్మకంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను వివిధ రకాలుగా చేసుకునే ప్రాధాన్యత బతుకమ్మ పండుగకు ఉంది.బతుకమ్మ నిమజ్జనానికి పోలీసుల బందోబస్తుశనివారం జరిగే సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు దొంగతనాలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రధాన రహదారుల గుండా బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంతం లో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. బతుకమ్మలకు స్వాగతం పలికే పాటల మైకులు డీజే లను ఏర్పాటు చేయనున్నారు.

వేములవాడ వార్త



తడగొండ గౌడ సంఘం అధ్యక్షునిగా చింతలకోటి పరుశరాములు గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

మండలంలోని తడగొండ గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం రేణుకా మాత ఎల్లమ్మ ఆలయం వద్ద నిర్వహించారు. ఈ ఎన్నికలో అధ్యక్షునిగా చింతలకోటి పరుశరాములు గౌడ్, ఉపాధ్యక్షునిగా అరవింద్ గౌడ్, గౌరవ అధ్యక్షులు క్యాషియర్ గా నాగుల ప్రశాంత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను బీజేపీ నాయకులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కరీంనగర్ లో కలిసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట పలు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దుర్గామాత అమ్మవారు

చందుర్తి: ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పల్లె మీద యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు ఐదవ రోజు గురువారం లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు మ్యాకల రాజు, పందిరి శ్రీనివాస్. తాళ్ల పెళ్లి కాశీనాథం. అటుకుల మధుసుధన్.ఆడ గట్ల గంగాధర్. గడ్డం అనిల్, వడ్నాల శ్రీనివాస్. శశాంక్. మానుకనాగరాజు. చిగుర్ల గిరీష్ భవాని దీక్ష చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలో దుర్గ మాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి.

సద్దుల బతుకమ్మకు ట్రాఫిక్ ఆంక్షలు.

.వేములవాడ ప్రభాతవార్త:

సద్దుల బతుకమ్మ వేడుకల నేపథ్యంలో వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు విధిస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. అక్టోబర్ 16న మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆంక్షలు అమల్లోకి రానున్నాయి.సిరిసిల్ల, కరీంనగర్ వైపు నుంచి కోరుట్ల వెళ్లే వాహనాలు మహంకాళి టెంపుల్-మున్నూరు కాపు సత్రం-సాయి రక్షా ధాబా-పెద్దమ్మ టెంపుల్-చెక్కపల్లి బస్టాండ్-కోరుట్ల బస్టాండ్ మీదుగా వెళ్లాలి. కోరుట్ల నుంచి వచ్చే వాహనాలు కూడా ఇదే మార్గంలో తిరిగి రావాలని పోలీసులు సూచించారు.ప్రజలు, వాహనదారులు, భక్తులు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని కోరారు.

లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దుర్గామాత అమ్మవారు

చందుర్తి: ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పల్లె మీద యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు ఐదవ రోజు గురువారం లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు మ్యాకల రాజు, పందిరి శ్రీనివాస్. తాళ్ల పెళ్లి కాశీనాథం. అటుకుల మధుసుధన్.ఆడ గట్ల గంగాధర్. గడ్డం అనిల్, వడ్నాల శ్రీనివాస్. శశాంక్. మానుకనాగరాజు. చిగుర్ల గిరీష్ భవాని దీక్ష చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలో దుర్గ మాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి.

వ్యవసాయంలో మహిళల పాత్ర కీలకం

శిక్షణ పొంది ఉపాధి పొందాలి

డిపిఎం రవికుమార్

సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

రామగిరి ప్రభాతవార్త



మహిళారైతులువ్యవసాయరంగంలోతమ నైపుణ్యాలనుపెంపొందించుకోవడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని డీపీఎం రవికుమార్,సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి సూచించారు. జాతీయ మహిళా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) రామగిరి ఆధ్వర్యంలో గురువారం కల్వచర్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగంలో మహిళల ప్రాధాన్యం, స్వయం సహాయక సంఘాల ద్వారా ఉపాధి పొందే అవకాశాలను వివరించారు. గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ మహిళలకు కుట్టు మిషన్లు, అగరబత్తుల తయారీ తదితర రంగాల్లో వారి ఆసక్తికి అనుగుణంగా అందిస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు. కేవీకే శాస్త్రవేత్తలు మహిళా రైతులకు వ్యవసాయంలో శ్రమను తగ్గించే సాంకేతికతలు, వివిధ శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. పొలాల్లో క్షేత్ర పరిశీలనలు నిర్వహిస్తూ మహిళా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కేవీకేలో మిరపతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇస్తున్నామని, ఆసక్తి ఉన్న మహిళలు ఈఅవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యాన పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ప్రణీత్‌కుమార్ ఉద్యాన పంటల ప్రాధాన్యం, వాటి ఉప ఉత్పత్తుల తయారీ, వాటి ద్వారా లభించే ఉపాధి అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ భాస్కరరావు, డాక్టర్ వినోద్‌కుమార్, డాక్టర్ నవ్య, ఏపీఎం పద్మ, సీసీ శ్రీధర్, మహిళా రైతులు పాల్గొన్నారు.

బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లు

దసరా జమ్మి చెట్టు గద్దెను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని, బతుకమ్మ నిమజ్జన కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా మంథని మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్ తమ్మ చెరువు కట్ట పరిసరాలను పరిశీలించారు. గురువారం వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో కలసి అయన పరిశీలించారు.అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టు గద్దె ప్రదేశమును, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, బతుకమ్మ నిమజ్జనానికి వచ్చే మహిళలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో తగినంత లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య చర్యలు చేపడతామని పేర్కొన్నారు. తమ్మ చెరువు కట్ట పరిసరాల్లో అవసరమైన సుందరీకరణ పనులు చేపట్టి, పండుగను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.అలాగే దసరా పండుగ సందర్భంగా ప్రజలు సంప్రదాయబద్ధంగా జమ్మి పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా జమ్మి చెట్టు గద్దె ప్రదేశాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రాంతాల్లో పరిశుభ్రత, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షి ంచారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బతుకమ్మ, దసరా పండుగలను మంథని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకునేలా మున్సిపాలిటీ తరఫున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడతామని తెలిపారు.వారి వెంట కౌన్సిలర్ వంశీ పాల్గొన్నారు.

వ్యాపార లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న ఎస్ వి మార్ట్ సూపర్ మార్కెట్ కు రూ.50 వేల జరిమానా

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ శాఖ నుంచి తప్పనిసరిగా పొందాల్సిన వ్యాపార లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న ఎస్ వి మార్ట్ సూపర్ మార్కెట్ షాపుకు మున్సిపల్ శాఖ అధికారులు గురువారం రూ.50వేలు జరిమానా విధించారు. గత రెండు సంవత్సరాలుగా వ్యాపార లైసెన్స్ లేకుండానే షాప్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విషయమై పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు లైసెన్స్ పొందకపోవడంతో రూ.50,000 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, మంథని మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారాలు నిర్వహించే ప్రతి వ్యాపారస్తుడు తప్పనిసరిగా మున్సిపల్ శాఖ నుంచి వ్యాపార లైసెన్స్ పొందాలని తెలిపారు. లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహించే వారిపై ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కావున మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులందరూ తమ వ్యాపారాలకు అవసరమైన లైసెన్సులను తప్పనిసరిగా పొందాలని, మున్సిపల్ నిబంధనలను పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించాలని కమిషనర్ సూచించారు.

మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం నేటి యువతకు ఆదర్శం

కలాం జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు పంపిణీ

రామగిరి ప్రభాతవార్త



భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటి యువతకు ఆదర్శమని బిజెపి జిల్లా నాయకుడు మోలుమూరు శ్రీనివాస్ అన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ పారిశుద్ధ్య కార్మికులకు అరటిపండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సాధారణ కుటుంబంలో జన్మించి, తన అసాధారణ ప్రతిభతో భారతదేశం గర్వించే స్థాయికి ఎదిగిన మహనీయుడని కొనియాడారు. భారత అంతరిక్ష పరిశోధన, క్షి పణి సాంకేతిక రంగాల అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు.రాష్ట్రపతిగా దేశ ప్రజలకు సేవలందించడంతో పాటు, విద్యార్థులు, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, కష్టపడే తత్వం, ఉన్నత లక్ష్యాలను సాధించాలనే సంకల్పాన్ని నింపిన గొప్ప స్ఫూర్తిప్రదాత డాక్టర్ అబ్దుల్ కలాం అని పేర్కొన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని, వారి కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని అన్నారు. మహనీయుల జయంతులను పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో సేవాభావాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ తో పాటుపారిశుద్ధ కార్మికులు వెంకటేష్ రాజయ్య రాణి నాగరాజు లక్షి మ్మ మల్లేశ్వరి డ్రైవర్ రాజయ్య అధిక సంఖ్యలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

మంథని వార్త





దుర్గామాత పూజ లో పాల్గొన్న జిఎంలు

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి అడ్రియాల లాంగ్ వాల్ గని నందు దుర్గామాత శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం చండీ హోమం, మహా ప్రసాద వితరణ, బోనాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వెంకట లక్షి మ్మ దంపతులు పాల్గొని దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్, యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, మేనేజర్ పెంచలయ్య తో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, పిట్ కార్యదర్శులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ సబ్‌స్టేషన్‌లో 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని డివిజన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ సామర్థం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 8 ఎంవీఏకు పెంచి గురువారం విజయవంతంగా ఛార్జింగ్ చేసినట్లు మంథని డీఈ వి.ప్రభాకర్ తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ మంథని సబ్‌డివిజన్, ఏక్లాస్‌పూర్ ఆపరేషన్ సెక్షన్ పరిధిలోకి వస్తుంది. పెరిగిన విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా పరిసర ప్రాంతాల వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు ఓవర్‌లోడ్ సమస్యలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ ఆపరేషన్, మంథని, ఏడీ ట్రాన్స్‌ఫార్మర్స్ పెద్దపల్లి, ఏ ఆపరేషన ఏక్లాస్‌పూర్, ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్, పెద్దపల్లి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

బేగంపేట ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్‌వో

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంలోని బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ పవిత్ర గురువారం సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్య కార్యక్రమాల అమలు, వైద్య సేవలపై సమీక్షి ంచారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంతంగా అమలు చేసి, రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్‌కుమార్, సీహెచ్‌వో బి.భరత్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ స్వప్న, స్టాఫ్ నర్స్ రజమణి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం ధర్మపురి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో గురువారం నూతన ఆరోగ్య ఉప కేంద్రం, పిల్లల పార్క్, ఓపెన్ జిమ్‌ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించి, తాగునీటి పైపులైన్లను అందుబాటులోకి తెచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామస్థాయిలోనే ప్రాథమిక వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మహిళలు, గర్భిణులు, చిన్నారులు, వృద్ధులకు సకాలంలో వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. పిల్లల ఎదుగుదలకు పార్కులు, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఓపెన్ జిమ్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత తాగునీరు అందించాలని, నూతనంగా ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశుభ్రంగా నిర్వహించాలని అధికారులను



ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి మ్మ, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,

సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

ఆదివారం, సోమవారం గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ (పెద్ద బతుకమ్మ) వేడుకలకు గొల్లపల్లి మండలవ్యాప్తంగా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అక్టోబర్ 10న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజుల పూల పండుగ అక్టోబర్ 18న ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలతో ముగియనుంది.మండల కేంద్రంతో పాటు మండలం లోని కొన్ని గ్రామాల్లో ఆదివారం, మరికొన్ని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు స్థానిక సర్పంచులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల సమీపంలోని చెరువులు, కుంటల వద్ద బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నారు. గ్రామాల్లోని ప్రధాన రహదారులను చదును చేయడం, రోడ్లపై గుంతలను పూడ్చడం, బారికేడ్లు ఏర్పాటు చేయడం, చెరువులు, కుంటల గట్ల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించడం వంటి పనులు చేపడుతున్నారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు తంగేడు, గునుగు, చామంతి తదితర రంగురంగుల



పూలతో గోపురాకారంలో బతుకమ్మలను పేర్చి అందంగా తీర్చిదిద్దుతారు. అనంతరం బతుకమ్మల చుట్టూ సంప్రదాయబద్ధంగా తిరుగుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ పాటలు పాడుతారు. పేద, ధనిక తేడాలు లేకుండా, వయోభేదాన్ని పక్కనపెట్టి మహిళలు, యువతులు నూతన వస్త్రాలు ధరించి కాలనీల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మ ఆడుతూ సామూహికంగా వేడుకల్లో పాల్గొంటారు.అనంతరం చెరువుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేసి, వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటూ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు. ఆడపడుచుల ఆత్మీయత, ఐక్యతకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలతో గొల్లపల్లి మండలవ్యాప్తంగా పండుగ సందడి నెలకొననుంది.

సత్యం కుటుంబానికి బొంజేందర్ రెడ్డి ఆర్థిక సాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు చిలువేరి సత్యం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న శంకర్రావుపేట గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు, సామాజిక సేవకుడు ఎడమల బొంజేందర్ రెడ్డి మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి అండగా నిలిచారు.గురువారం సత్యం నివాసానికి వెళ్లిన బొంజేందర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న అనంతరం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న బొంజేందర్ రెడ్డిని పలువురు అభినందించారు.ఈ



కార్యక్రమంలో శంకర్రావుపేట ఉపసర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆవారి చందు,బీజేపీ నాయకుడు ఏలేటి లింగారెడ్డి,నాయకులు బోలిశెట్టి లక్ష్మణ్,గోవిందుల జలపతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మానకొండూరు, ప్రభాతవార్త :అక్టోబర్ 15:

మానకొండూరు మండలంలోని వెల్ది గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మానకొండూరు మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు ఆధ్వర్యంలో గ్రామంలో ముందస్తుగా నిర్వహించిన బతకమ్మ సంబరాల్లో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంబరాలు వేడుకలువేడుకలు జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో మహిళలు ఆటపాటలతో నృత్యాలు చేపడుతూ, కోలాటాలతో సందడితో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పువ్వులను దేవుళ్ళుగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. మహిళలు, సద్దుల బతుకమ్మ



వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, మాజీ సర్పంచ్ రుద్రవరం లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సంతోషిని, గ్రామ వార్డు సభ్యులు బొబ్బిలి రాజశేఖర్, గడమల్ల రేవన్, పినమల్ల సరిత, సంబోధి జోత్స్న, ముస్కం రాజు, గుజ్జ ప్రభాకర్, రుద్రవరం స్వరూప, జేరిపోతుల సతీష్, మహంకాళి కృష్ణవేణి, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ మహిళలు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

చీకటి కష్టాలకు చెక్.. పల్లెల్లో వెలుగులకు లైన్ క్లియర్



సర్పంచ్ ముంజ మహేశ్వరి చొరవతో విద్యుత్ స్తంభాలు, వీధి లైన్ల ఏర్పాటు

పెగడపల్లి, ప్రభాతవార్త:

కొండయ్యపల్లె, పుల్లయ్యపల్లె ప్రజల ఎదురుచూపులకు తెరపడింది. గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి, పాలకవర్గం చొరవతో కొండయ్యపల్లె, పుల్లయ్యపల్లె నుంచి కొండమ్మ చెరువు కల్వర్టు వరకు కొత్త విద్యుత్ స్తంభాలు, వీధి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేయగా, వారు వెంటనే స్పందించి గురువారం పనులు పూర్తి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ విద్యుత్ అధికారులతో పాటు మాజీ వార్డు సభ్యుడు క్యాస మల్లయ్య, బూర్గు తిరుపతి, క్యాస శ్రీనివాస్, క్యాస శ్రావణ్, సహకరించిన రెండు గ్రామాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా దుర్గామాత బోనాల పండుగ



గొల్లపల్లి, ప్రభాతవార్త:

దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు రాఘవపట్నం,గంగాదేవి పల్లె గ్రామంలో దుర్గామాత బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో విజయదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో, రాఘవపట్నం,గంగాదేవి పల్లె గ్రామంలో అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో బోనాల వేడుకలను నిర్వహించారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నుంచి మహిళలు తలపై బోనాలు ఎత్తుకొని డీజే చప్పుళ్ల పాటల నడుమ ఊరేగింపుగా బయలుదేరారు. యువతీ యువకులు దుర్గామాత పాటలకు కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. దుర్గామాత వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.భక్తులు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి మండపాల వద్దకు చేరుకొని నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని మొక్కు కొన్నారు.ఈ కార్యక్రమాల్లో విజయదుర్గ సేవా సమితి, అమ్మ భవాని సేవా సమితి సభ్యులతో పాటు యువతీ యువకులు,భవాని దీక్షాపరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిఎల్ఓ కేంద్రం ఆర్డీఓ తనిఖీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ లో గల బిఎల్ఓ కేంద్రాన్ని గురువారం హుజురాబాద్ ఆర్డీఓ నాయక్ వాడి జల కుమారి సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓ ల పనితీరును ఆడిగి తెలుసుకున్నారు. నోటీసులు తీసుకున్న వారు ఇంకా ఎందరు జవాబులు ఇవ్వలేదు అన్న విషయాన్ని ఆమె అడిగి తెలుసుకున్నారు. సమయం మించిపోయిన వారికోసం ఎన్నికల సంఘం మరోక అవకాశం ఇచ్చిందని, దీనిని సంబంధిత ఓటర్లు వినియోగించుకోవాలన్నారు. గురు, శుక్రవారాల్లో నోటీసులకు జవాబు ఇవ్వడానికి అవకాశం ఇచ్చిందని ఆమె తెలిపారు. ఆమె వెంట హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్, సూపరిండెంట్ బాలకిషన్, నాయకులు సందమల్ల బాబు, బిఎల్ఓ లు ఉన్నారు.

కళ్యాణలక్ష్మీతో పేద కుటుంబాలకు భరోసా..

140 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
మున్సిపల్ కార్మికులకు దుస్తులు, పాదరక్షల అందజేత
వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాత వార్త: పేద కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాల్‌లో సుల్తానాబాద్ పట్టణం, మండలం, ఎలిగేడు మండలాలకు చెందిన 140 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.1,40,16,240 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం సుల్తానాబాద్ మున్సిపల్ కార్మికులకు దుస్తులు, పాదరక్షలను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నవడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రైతులకు మద్దతు ధర కల్పించడంతో పాటు సన్నవడ్లకు బోనస్ అందిస్తూ ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నట్లు వివరించారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా రైతులు, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.రానున్న యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు సాగు



చేయాలని విజయరమణారావు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, దీంతో భూగర్భ జలాలు తగ్గి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. రైతులు ఏ పంట వేసినా ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్‌లో చేరిసుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామ ఉపసర్పంచ్ కవ్వంపల్లి కార్తీక్ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా విజయరమణారావు ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, సుల్తానాబాద్, ఎలిగేడు మండలాల సింగిల్ విండో చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జయదుర్గా దేవి ఆలయంలో చండీ హోమం

కొప్పుల ఈశ్వర్ దంపతుల ప్రత్యేక పూజలు

గోదావరిఖని, ప్రభాతవార్త: అమ్మవారి దయ ఉంటే ప్రతి ఒక్కరి జీవితం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గ ప్రజలపై జగన్మాత జయదుర్గా దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోదావరిఖని జవహర్‌నగర్‌లోని శ్రీ జయదుర్గా దేవి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, చండీ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, స్నేహలత దంపతులు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, చండీ హోమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రజలు, భక్తులు నియమనిష్ఠలతో, ప్రశాంత వాతావరణంలో భక్తిభావంతో జరుపుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ



తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, కౌశిక్ హరి, పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమత, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాలను స్వీకరించి దీక్ష చేపట్టారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట

కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు
పార్టీ శ్రేణులతో కలిసి బతుకమ్మ ఆడిన ప్రణవ్

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాత వార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లయిన బతుకమ్మ పండుగను గురువారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొని, మహిళా నాయకురాళ్లతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా పార్టీ కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడంతో, నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళా శ్రేణులతో కార్యాలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మహిళలకు ముందస్తుగా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పూలను ప్రకృతిగా భావించి పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ప్రతి ఆడబిడ్డ సంతోషంగా జరుపుకునే ఈ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట



వేస్తోందని, ఇంటికి దీపం ఇల్లాలు అన్న నానుడికి తగ్గట్లుగా మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మహిళా సాధికారత కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ మండలాల, పట్టణ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

స్నేహా స్కానింగ్ సెంటర్ ప్రారంభం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్నేహా స్కానింగ్ సెంటర్‌ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ ఆడేపు స్నేహా, డాక్టర్ చిలుక చైతన్య, అలాగే ఆడెపు శివకుమార్, ఆడెపు రాజ్ కుమార్, శివాజీ, చిలుక బలరాం మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఇతర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పోలీసుల సేవలు, త్యాగాలను తెలియజేసేలా యువత తమ సృజనాత్మకతను ప్రదర్శించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
యువతకు ఫోటోలు, షార్ట్ ఫిలిమ్స్ పోటీలు



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీసుల సేవలు, త్యాగాలను ప్రజలకు తెలియజేసేలా యువత తమ సృజనాత్మకతను ప్రదర్శించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో, సమాజ రక్షణలో విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు అర్పించిన అమర పోలీసుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోలీసుల విధి నిర్వహణ, సేవలు, త్యాగాలు ప్రతిబింబించేలా ఫోటోలు, లఘుచిత్రాలు రూపొందించాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు పోలీసులకు సంబంధించిన అంశాలపై తీసిన 3 ఫోటోలు, 3 నిమిషాలకు మించని ఒక షార్ట్ ఫిలింను ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోగా రామగుండం పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) కార్యాలయంలో అందజేయాలి. ఫోటోలు 10 8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. షార్ట్ ఫిలింను పెన్‌డ్రైవ్‌లో పూర్తి వ్యక్తిగత వివరాలతో సమర్పించాలి. కమిషనరేట్ స్థాయిలో ఎంపిక చేసిన 3 ఉత్తమ ఫోటోలు, 3 ఉత్తమ షార్ట్ ఫిలిమ్స్‌ను రాష్ట్రస్థాయి పోటీల కోసం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి పంపించనున్నట్లు సీపీ తెలిపారు.



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు పెద్దపల్లి జట్టుకు కొత్త క్రీడా దుస్తులు

పెద్దపల్లి, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటున్న పెద్దపల్లి జిల్లా బాలబాలికల జట్టుకు క్రీడా దుస్తులు అందజేసినట్లు ఖోఖో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు. సరూర్‌నగర్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమైన జిల్లా క్రీడాకారులకు పెద్దపల్లి జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ దుస్తులను అందించారు. ఖోఖో సంఘం అధ్యక్షుడు వేల్పుల కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ సహకారంతో తిరుపతి, శ్రీనివాస్ పీఈటీలు క్రీడా దుస్తులను స్పాన్సర్ చేశారు. క్రీడాకారులకు సహకారం అందించిన స్పాన్సర్లను జిల్లా ఖోఖో సంఘం అభినందించింది. ఈ కార్యక్రమంలో ఇండియా కోచ్ నరేష్, పీఈటీల సంఘం అధ్యక్షుడు సురేందర్, అశోక్, పూర్ణిమ, కిషోర్, రాధ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు విదేశాల్లో ఉద్యోగావకాశాలు

జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాకు చెందిన అర్హులైన నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా ఒమన్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుదాబి, కువైట్, ఖతార్ దేశాల్లో వివిధ ఉద్యోగాలకు నియామక అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒమన్‌లో అగ్రికల్చర్ వర్కర్ పోస్టులకు పదో తరగతి, ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బహ్రెయిన్‌లో లాస్ రికవరీ సూపర్‌వైజర్ ఉద్యోగానికి ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలని వివరించారు. కువైట్‌లో సూపర్‌వైజర్, కెమిస్ట్ పోస్టులకు బీఎస్సీ లేదా డిప్లొమా అర్హతలు అవసరమని తెలిపారు. ఖతార్‌లో నర్స్ టెక్నీషియన్, లైసెన్స్‌డ్ ప్రాక్టీషనర్ నర్స్ ఉద్యోగాలకు సంబంధిత నర్సింగ్ అర్హతతో పాటు అవసరమైన వృత్తిపరమైన లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఉద్యోగాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం టామ్‌కామ్ హెల్ప్‌లైన్ నంబర్లు 08035524946, 04023342040ను సంప్రదించాలని, విద్యార్హతలు, అనుభవానికి సరిపోయే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ కోరారు.

మానకొండూరు నూతన మార్కెట్ కమిటీ నియామకం

.చైర్మన్ రేవెల్లి రాజలింగవ్వైస్ చైర్మన్ రామిడి శ్రీనివాస్ రెడ్డి..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని నియమిస్తూ గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మానకొండూరు మార్కెట్ చైర్మన్ గా రేవెల్లి రాజలింగయ్య (రంగపేట), మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి శ్రీనివాస్ రెడ్డి (ఊటూర్), మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల కవిత, తమ్మిశెట్టి రాజయ్య, రామినేని రామ నర్సయ్య, కనకం అశోక్, రాపాక రాజేశ్వర్, కుంభం చిరంజీవి, కొత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మందల సంపత్ రెడ్డి, ముక్కెర సతీష్ కుమార్, దూలం వీరస్వామి, అరవేణి రామాంజయ్య, విశ్వ నందుల వీరకుమార్, పిఎసిఎస్ మానకొండూరు చైర్మన్, డిస్టిక్ మార్కెటింగ్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ అధికారి, మానకొండూర్ సర్పంచ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మానకొండూరులో మార్కెట్ నూతన పాలకవర్గం నియామకంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. తమ నియామకానికి





సహకరించిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, మండల కాంగ్రెస్ నేతలకు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ రేవెల్లి రాజ లింగయ్య, వైస్ చైర్మన్ రామిడి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో ప్రతి లబ్ధిదారున్ని ఆదుకుంటాం

సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన ప్రణవ్

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

కష్ట సమయంలో పేదవారికి అండగా నిలిచి వారికి మేమున్నామనే భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున మన ఊరుమన కాంగ్రెస్‌మన ప్రణవ్ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలంలోనిమాచనపల్లి,జగ్గయ్యపల్లి,కోరపల్లి,విలాసాగర్,నగురం,వావిలాల ,నాగంపేట,శాయంపేట,మడిపల్లి గ్రామాల్లో రూ 8 లక్షల విలువ చేసే 17 చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.పరిస్థితి బాగోలేక అనారోగ్యం బారిన పడి ఆసుపత్రులపాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆదుకుంటున్నామని,గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు వివిధ సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని వాటిని పరిష్కరించడానికి కృషిచేస్తున్నామని అన్నారు. కష్ట సమయంలో అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి,ఇంచార్జి ప్రణవ్ బాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,మండల అధ్యక్షుడు వీరమనేని పరిషరామారావు,పట్టణ అధ్యక్షుడు,ప్రజా ప్రతినిధులు,బ్లాక్ కాంగ్రెస్,సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి,



శ్రీపతి నరేష్ గౌడ్, మడిపల్లి సర్పంచ్ పసుల (మ్యాకమల్ల) తిరుమల వెంకటేష్,ఎగ్గేటి సదానందం మ్యాకమల్ల అశోక్, మర్రి శ్రీనివాస్, రాముడి సూర్యతేజ రెడ్డి, అంజిబాబు,బీసీ,ఎస్సీ,మైనారిటీ,యూత్,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలి...నియోజకవర్గంలోని ప్రజలందరిపై దుర్గామాత అమ్మవారి కృప ఉండాలని,అమ్మవారి దయవల్ల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.జమ్మికుంట మండల పరిధిలోని గ్రామాల్లో దుర్గామాత మండపాలను సందర్శించి దుర్గామాతను దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భారతదేశంలో మాతృ శక్తి వెలకట్టలేనిది

విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షురాలు సునీత రామ్మోహన్ రెడ్డి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

భారతదేశంలో మాతృశక్తి వెలకట్టలేనిదని విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షురాలు సునీత రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రఖండలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మాతృ శక్తి ,దుర్గావాయిని ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోనీ స్థానిక శివాలయంలో 350 మంది మాతృ మూర్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షురాలు సునీత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, అఖండ భారత దేశంలో స్త్రీ కేవలం ఒక వ్యక్తి కాదనీ సంపూర్ణమైన చైతన్యం, కుటుంబానికి మూలాధారం, సమాజానికి ప్రేరణ, జాతికి ఆత్మ ,స్త్రీ సంపూర్ణ మానవత్వం, ప్రకృతి పట్ల బాధ్యత వహిస్తూ శతాబ్దాల నుండి భారతీయ సంస్కృతిలో స్త్రీ శక్తి, కరుణ, మమత సమర్పణ త్యాగం స్వరూపంగా భావించబడుతుందనీ తెలిపారు.సమాజ నిర్మాణానికి మార్గదర్శకులుగా ,విభిన్న పాత్రలో తన బాధ్యత నిర్వహిస్తుందనీ ఇలాంటి శక్తి కలిగిన మాతృ శక్తి దేశంలో కొందరి దుర్మార్గుల కుతంత్రాలతో నేటితరం అమ్మాయిలు లవ్ జిహాద్ పేరుతో మోసపోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి మోసాలకు లొంగిపోకూడదనీ దుర్గామాత,శక్తి స్వరూపిణి,ఝాన్సీ లక్ష్మీ బాయి,రాణిరుద్రమదేవి లాగా, ఉండాలని ,కుటుంబంలో మాతృ శక్తి చాలా విలువైనదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట



మాతృశక్తి మండల సమయోజక్ దొడ్డ సునీత మండల ఉపాధ్యక్షురాలు రామిని రమా, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మాతృ శక్తి పద్మజ, విశ్వహిందూ పరిషత్ ప్రాంత సేవ ప్రముఖ కోమల రాజిరెడ్డి, ప్రాంత గోరక్ష ప్రముఖ ఉటుకూరి రాధాకృష్ణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రావు, జిల్లా కార్యదర్శి శ్యాంజి, జమ్మికుంట విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు పాకాల రవీందర్ రెడ్డి,కార్యదర్శి పత్తి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సమ్మిరెడ్డి ,జమ్మికుంట మండల సామాజిక సమరసిత సంయోజక్ ఆకారపు రమేష్, జమ్మికుంట మండల గోరక్ష ప్రముఖ శ్రీరామోజు మహేందర్,కార్యకర్త సభ్యులు తోడేటి జితేందర్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రావు కళ్లెపు చేంజ్ పరిషత్ మహిళామూర్తులు కార్యకర్తలు సిటీ కార్యదర్శి శశాంక్ , నిరూపు,సహకార కార్యదర్శులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

బదిలీపై వెళ్తున్న జూనియర్ అసిస్టెంట్ మోహన్ కు ఘన సన్మానం

.ఇల్లందకుంట ప్రభాతవార్త;

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన కె మోహన్ యాదవ్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా దేవస్థానంలో ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ,విధుల నిర్వహణలో ఆయన చూపిన అంకితభావాన్ని కొనియాడారు.ఆయన బదిలీపై శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెట్టుగుట్ట కు వెళ్తున్న నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియజేస్తూ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని



ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారి బి.నదయ్య ,గ్రామ సర్పంచ్ దార సురేష్, ఉప సర్పంచ్ రంజిత్,మాజీ చైర్మన్ ఇంగ్లే రామారావు ,దేవస్థాన సిబ్బంది,మాజీ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మురుగు పాలవుతున్న భగీరథ జలాలు



తాగునీటి వృధాను అరికట్టాలి బిసి జేఏసి డిమాండ్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో మిషన్ భగీరథ తాగునీరు రోడ్లపాలై మురుగు కాలువల్లో కలుస్తోందని, ఈ వృధాను తక్షణమే అరికట్టాలని బిసి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని విజయ డయాగ్నస్టిక్ కేంద్రం, కేరళ స్కూల్ తదితర ప్రాంతాల్లో వారు పర్యటించి నీటి వృధాను పరిశీలించారు.ఈ సందర్భంగా బిసి జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న మాట్లాడుతూ... మున్సిపల్, మిషన్ భగీరథ అధికారుల నిరక్ష్యం వల్లే విలువైన తాగునీరు వృధా అవుతోందని మండిపడ్డారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో నీటి ఎద్దడి రాకుండా అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తం కావాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో అవసరానికి మించి సరఫరా అవుతూ నీరు వృధా అవుతుంటే, మరికొన్ని చోట్ల నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులు, వార్డు కౌన్సిలర్లు స్పందించి పైపుల లీకేజీలకు మరమ్మతులు చేయించాలని కోరారు. అలాగే ప్రతి ఇంటి నల్లాకు క్యాప్‌లు అమర్చేలా చర్యలు తీసుకుని, నీటి వృధాను అడ్డుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు ఇప్పకాయల సాగర్, ప్రవీణ్ కుమార్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగడ్డలో హైమస్ లైట్ల ప్రారంభం



చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐదు హైమస్ లైట్లను గ్రామ సర్పంచ్ దూది మనిషా శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బతుకమ్మ పండుగ పురస్కరించుకొని గ్రామంలో ప్రధాన వీధులలో లైట్లను అమార్చినట్లు తెలిపారు. ఆడపడుచులు ఆనందం కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జిల్లెల రమేష్. ఉపసర్పంచ్ ప్రవీణ్ రెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉన్నత స్ఫూర్తిదాయక వ్యక్తి అబ్దుల్ కలాం



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రంలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం మాజీ రాష్ట్రపతిగా ఎన్నో సేవలు నిర్వహించారని , సైంటిస్ట్ గా ఎన్నో వైవిధ్యభరితమైన ఆవిష్కరణలు సృష్టించారని పేర్కొన్నారు. ఆయన ఎప్పుడూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాల దిశగా వెళ్లాలని తెలిపారని వారు తెలిపిన విధంగా నిరంతరం విద్యార్థులు తమ తమ లక్ష్యాల కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట పలువురు బిసి రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి. సంక్షేమానికి పెద్దపీట

ప్రజా సేవకే ఎమ్మెల్యే పదవి అంకితం చేశా

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి : ప్రభాతవార్త

అభివృద్ధి.సంక్షేమం అనే రెండు కళ్లతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రైతును రాజుగా చూడటమే కాకుండా, రారాజుగా నిలబెట్టాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.గురువారం చందుర్తి, సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లు గసికంటి ప్రభాకర్, ఎగోళపు శ్రీనివాస్ డైరెక్టర్ల అభినందన సభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు సాగునీరు, నాణ్యమైన విద్యుత్, పంటలకు గిట్టుబాటు ధర, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రూ.76 వేల కోట్ల రైతు రుణమాఫీ చేపట్టిందని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని దండగ నుంచి పండుగగా మార్చేందుకు వైఎస్, రాజశేఖర్ రెడ్డి కృషి చేశారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.20,650 కోట్లతో సుమారు 25.28 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ ప్రయోజనం కల్పించినట్లు వివరించారు.రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించడం, కనీస మద్దతు ధరతో పంటలను కొనుగోలు చేయడం ద్వారా రైతుల్లో నమ్మకం పెరిగిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, దళారుల సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వేములవాడ నియోజకవర్గంలో సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. గతంలో తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్రలు చేసి, ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిన అంశాలను ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించే అవకాశం లభించిందన్నారు.కళికోట సురమ్మ ప్రాజెక్టుకు సంబంధించి సుమారు రూ.80 కోట్ల నిధులతో పనులు చేపడుతున్నామని, ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 48 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. అదేవిధంగా సాగునీటి వనరుల అభివృద్ధి, చెరువులకు నీటి సరఫరా, ఎత్తిపోతల పథకాల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గతంలో ప్రారంభమైన పలు సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయడంతో పాటు, రైతులకు వేసవిలోనూ సాగునీరు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు అందితేనే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని అన్నారు.వేములవాడ



నియోజకవర్గంలో గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఊపునిచ్చామని ఆది శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో సుమారు రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.విద్య, వైద్యం, సాగునీరు, రహదారులు, వంతెనలు, విద్యుత్ వంటి రంగాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి ద్వారా నియోజకవర్గానికి మరింత గుర్తింపు తీసుకురావడమే కాకుండా, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఎమ్మెల్యే పదవిని హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తున్నానని ఆది శ్రీనివాస్ అన్నారు. తన రాజకీయ ప్రస్థానం 1995లో ప్రారంభమైందని, జెడ్పీటీసీ సభ్యుడిగా, ఇతర ప్రజాప్రతినిధి బాధ్యతల్లో పనిచేస్తూ ప్రజలకు దగ్గరయ్యానని గుర్తుచేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల తరఫున పోరాడిన సమస్యలను, అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించే అవకాశం రావడం తనకు సంతోషంగా ఉందన్నారు. వేములవాడ నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తానని స్పష్టం చేశారు.బీసీ, మైనారిటీ, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తూ, సామాన్య ప్రజలు సైతం అభివృద్ధి ఫలాలను అందుకునేలా పనిచేస్తున్నామని తెలిపారు.రైతుల సమస్యల పరిష్కారంలో కొత్తగా ఎన్నికైన సభ్యులు చురుగ్గా వ్యవహరించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. గ్రామాల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చూడాలని, పంటల కొనుగోలు విషయంలో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.రాజకీయాల్లో అందరికీ ఒకేసారి అవకాశాలు కల్పించడం సాధ్యం కాకపోయినా, పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పులి సత్యం. బొడిగే లావణ్య అనిల్ గౌడ్. ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ లు చేలుకల తిరుపతి. రాజు మాజీ జెడ్పిటిసిలు నాగం కుమార్. పొద్దుపొడుపు లింగారెడ్డి నాయకులు గొట్టే ప్రభాకర్. చింతపంటి రామస్వామి.అంచ రాంరెడ్డి. బొజ్జ మల్లేశం. సీతవోలు శ్రీ వర్ధన్. చిరంజీవి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

చందుర్తి లో బతుకమ్మ సంబరాలు



చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వపరంగా బతుకమ్మ సంబరాలను ప్రగతి మండల సమైక్య కార్యాలయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఐకెపి.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిబ్బంది. ఐకెపి సిబ్బంది మహిళలు బతుకమ్మలు ఆడుతూ సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ. ఐకెపి ఎపిఎం కళ్యాణి అంగన్వాడి ఉపాధ్యాయులు. మహిళా సంఘ సభ్యులు. వివో ఏలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు.

.ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణతో తరలివచ్చి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఉంచి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగా లక్ష్మి, గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు సరళ, పలువురు అంగన్‌వాడీ లు నర్మదా అరుణ పద్మ ఆయాలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తురక కాశ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండలం నిజామాబాద్ (చాంద్ నగర్) గ్రామంలో తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా 22 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, లీగల్ సెల్ ఇన్‌చార్జి సయ్యద్ యామిన్ భాష ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి, ఐక్యత, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

వేములవాడలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు.

.ఘనంగా అన్నప్రసాద వితరణ.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

..వేములవాడ ప్రభాత వార్త:



వేములవాడ సుభాష్‌నగర్‌లోని 11 టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఐదో రోజు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి కృపతో కుటుంబాల్లోని కష్టాలు, దోషాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని భక్తులు ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 11 టైగర్స్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని యూత్ సభ్యులు చేపడుతున్న ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను స్థానికులు అభినందించారు.

గర్జించిన సింగరేణి కార్మికులు

కదం తొక్కిన కార్మిక లోకానికి కృతజ్ఞతలు

టిబిజికెఎస్ ఆర్ జి త్రీ అండ్ ఏపీఏ ఉపాధ్యక్షులు నాగెల్లి

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కార్మిక వర్గం కేటీఆర్ సభతో గర్జించి సభను విజయవంతం చేసిన సింగరేణి కార్మికులకు కదం తొక్కిన కార్మిక లోకానికి టీబీజీకేఎస్ ఆర్ జి త్రీ ఏపీఏ ఉపాధ్యక్షుడు నాగేలు సొంబయ్య కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశ లో మాట్లాడుతూ సింగరేణిలో జరిగే అన్యాయాలను కుంభకోణాలను తమ సంఘం చూస్తూ ఊరుకోదని కార్మికులకు కావలసిన పనిముట్లు గాని రక్షణ పరికరాలలో గాని అలసత్వం వహించే యాజమాన్యాన్ని ప్రశ్నిస్తామని సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం,



సింగరేణికి రావలసిన బకాయిలను కొరకై కార్మికుల సంక్షేమ కార్యక్రమాల్లో కానీ అదేవిధంగా నెలకు రెండు మెడికల్ బోర్డు పెట్టే విధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ కార్మికుల ప్రతి సమస్యలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముందు ఉంటుందని కార్మికులకు తెలియజేస్తూ నిన్నటి సభను విజయవంతం చేసిన కార్మిక వర్గానికి మరియు బహిరంగ సభకు వచ్చిన పరిసర ప్రాంత ప్రజలకు అందరికీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్ జి త్రీ అండ్ ఏపీఏ డివిజన్ నాయకత్వం కృతజ్ఞతలు తెలిపారు

బతుకమ్మ వేడుకలకు సినీ నటుల సందడి

.వేములవాడకు రానున్న సాయికుమార్, రామ్ జగన్.

.వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు సినీ నటుల సందడి నెలకొననుంది. ప్రముఖ నటులు సాయికుమార్, రామ్ జగన్ బతుకమ్మ వేడుకలకు హాజరుకానున్నట్లు బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను వేములవాడలో వైభవంగా నిర్వహించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో సినీ నటుల రాక వేడుకలకు మరింత ఆకర్షణగా నిలవనుంది. రాజన్న సన్నిధిలో నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో వేలాది మంది మహిళలు, భక్తులు పాల్గొననున్న నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.బతుకమ్మ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను తీసుకువచ్చి పాటలు పాడుతూ, ఆటలాడుతూ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సినీ నటులు సాయికుమార్, రామ్ జగన్ పాల్గొనడం స్థానికులు, అభిమానుల్లో ఆసక్తి కలిగిస్తోంది.వేడుకలకు వచ్చే ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టింది. బతుకమ్మ వేడుకలను ప్రశాంతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.